## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : పృథ్వీరాజ్



మాట్లాడుతున్న నాయకులు

**సదాశివపేట, మార్చి 17, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా గురువారం నుంచి ఈదురు గాలులతో కూడిన కురిసిన వడగండ్ల వానలో రైతులు పండిస్తున్న పంటలు నీటిపాలయ్యా యని తెలంగాణ మంజీరా రైతు సమాఖ్య అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ వాపోయారు. అకాల వర్షాలతో రైతులు పండిస్తున్న ఉల్లి, మామిడి, జొన్న, మక్కజొన్న, కూరగాయాలు, బొప్పాయి తదితన పంటలు నేలారాలాయని, ఆరుగాలం కష్టించి పండిస్తున్న పంటలు పాడవడంతో నష్టపోయిన రైతులనుసిఎం చంద్రశేఖర్‌రావు ఆదుకోవాల్సి న అవసరం ఉందన్నారు. గ్రామాల్లో కల్గిన పంట నష్టాన్ని వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎకరాలకు 20వేల చొప్పన నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని సూచించారు. రైతు నాయకులు యం సంగిశెట్టి, జలీల్, శేఖర్, విజయ్ పాల్గొన్నారు.




## ఏసీబీ అధికారులమంటూ ఫోన్ చేసి డబ్బులు డిమాండ్

### వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచన

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఏసీబీ అధికారులమంటూ ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇలాంటివి నమ్మొద్దని వెంటనే పోలీసు అధికారులకు సమాచారం అందించాలని సీపీ శ్వేత సూచించారు. శుక్రవారం అమె మాట్లాడుతూ జిల్లాలో ఒకే రోజు నలుగురు అధికారులకు ఫోన్ కాల్స్ వచ్చాయన్నారు. జిల్లా పరిధిలోని ఎంపివో అధికారికి అపరిచిత వ్యక్తి ఫోన్ చేసి ఏసీబీ హెడ్ అఫీస్ నుంచి ఫోన్ చేస్తున్నామని అక్రమంగా అస్తులు కలిగి ఉన్నారని మీ పై ఉన్న ఆరోపణలు రద్దు చేయడానికి ముందుగా 1,50,000 పంపాలని అధికారిని కోరినట్లు తెలిపారు. సదరు అధికారి నాకు ఏలాంటి అస్తుల లేవని చెప్పగానే తిరిగి మళ్లి ఫోన్ చేసి 50 వేలు పంపాలని కోరినట్లు తెలిపారు. సదరు అధికారి సీపీ కార్యాలయాన్ని సంప్రదించారని తెలిపారు. ఎవరూ కూడా అపరిచితుల నుంచి ఫోన్ కాల్ చేస్తే ఏ ప్రభుత్వ అధికారి నమ్మొద్దని ఎలాంటి డబ్బులు చెల్లించోద్దన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ కాల్ చేసి డబ్బులు అడిగితే వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

### ప్రతి పారిశ్రామిక సంస్థ తమ వార్షిక లాభాలలో

# 2శాతం సీఎస్ఆర్ నిధులు అందజేయాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, మార్చి17 ప్రభాతవార్త:**
జిల్లా సమగ్రాభివృద్ధిలో సామాజిక బాధ్యతగా ప్రతి పారిశ్రామిక సంస్థ తమ వార్షిక లాభాలలో 2 శాతం సీఎస్ఆర్ నిధులు అందజేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్ లతో కలిసి పారిశ్రామికవేత్తలతో మాట్లాడుతూ పరిశ్రమల చట్టం ప్రకారం ప్రతి పారిశ్రామిక సంస్థ తమ లాభాలలో 2 శాతం కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) క్రింద సామాజిక సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయవలసి ఉంటుందన్నారు. మన జిల్లాలో కొందరు చిన్న చిన్న పారిశ్రామికవేత్తలు కూడా సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగస్వా ములు కావడం శుభసూచకమన్నారు. కాగా చాలా మంది పారిశ్రామికవేత్తలు జిల్లా యంత్రాంగానికి సరైన సామాచారం అందించకుండా ప్రధాన్యత లేని పనులకు సీఎస్ఆర్ నిధులు ఖర్చు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, తద్వారా అత్యవసర ప్రజావసర పనులను చేపట్టలేకపోతున్నామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన ఊరు మన బడి, హరితహారం వంటి ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలకు నిధుల కొరత లేదని, అటువంటి కార్యక్రమాలకు కొందరు పారిశ్రామిక వేత్తలు ఖర్చు చేస్తున్నారని అన్నారు. పారిశ్రామిక వేత్తలు తమ సీఎస్ఆర్ నిధుల్లో 30 నుండి 40 శాతం మేర స్థానిక అవసరాల నిమిత్తం ప్రజాప్రతినిధులు కోరిక మేరకు ఖర్చు చేసినా మిగతా 60 శాతం సీఎస్ఆర్ ఫండ్‌కు బదలాయిస్తే జిల్లాలోని ఏ ప్రాంతాలో అత్యవసర పనులు చేపట్టాలో గర్తించి జిల్లా యంత్రాంగం ద్వారా చేపట్టుటకు వీలుంటుందన్నారు. ఇట్టి సీఎస్ఆర్ ఫండ్స్ మానిటరింగ్ చేయుటకు జిల్లాలో ముఖ్య ప్రణాళికాధికారిని నోడల్ అధికారిగా ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. తద్వారా బీద వర్గాల సంక్షేమానికి ఏ పనులు అవసరమో గుర్తించి ఫలవంతమైన కార్యక్ర



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

మాలతో పాటు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో చిన్న చిన్న మరమ్మత్తులు, మురుగు కాలువల నిర్మాణం కళాశాలల్లో ఫర్నీచర్, డబుల్ బెడ్‌రూం ఇండ్ల సముదాయంలో మంచి నీటి సౌకర్యం, విద్యుత్ వంటి కనీస మౌలిక వసతులు, మాతా శిశ్ర సంరక్షణ కేంద్రంలో అంటెండెంట్స్‌కు షెడ్ల ఏర్పాటు, పర్యావరణ పరిరక్షణ, అటవీ ఆధారిత తదితర కార్యక్రమాలు చేపట్టుటకు, ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందించుటకు వీలుంటుందని అన్నారు. జిల్లాలో వివిధ అవసరాల నిమిత్తం ఎన్నో వినతులు వస్తుంటాయని, వాటిని క్రోడీకరిస్తూ ఏ ప్రాంతంలో అత్యంత ప్రాధాన్యతగా పనులు చేపట్టాలో గుర్తించి సూచిస్తామని, అదేవిధంగా జిల్లా యంత్రాంగం ద్వారా ఏ పనులు చేపడుతున్నామో వివరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి కృష్ణమూర్తి, సీపైవో మహమ్మద్ కాసీం, ఫారెస్ట్ ఫ్లస్ ప్రాంతీయ అధికారి సాయిలు, జిల్లాలోని 14 మంది పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులు

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను సస్పెండ్ చేయాలి

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి17 ప్రభాతవార్త:**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర పిలుపు మేరకు శుక్రవారం టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని, అలాగే పేపర్ లేకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు ఏబీవీపీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఏబీవీపీ నాయకులు కలెక్టర్ ఛాంబర్ లోకి వెళ్తామని వాగ్వాదానికి దిగడంతో పోలీసులకు, ఏబీవీపీ నాయకులకు మధ్య తోపులాట జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ మెదక్ జిల్లా కన్వీనర్ శశికాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల జీవితాలను రోడ్డు పాలు చేసే ప్రయత్నం జరుగుతుందని, ఈ పేపర్ లీకేజీ పూర్తిగా టీఆర్ఎస్ పార్టీ అనుచరుల చేతుల మీదుగా జరిగిందన్నారు. అధికార పార్టీ నాయకులు, టీఎస్‌పీఎస్సీ చైర్మన్ కనుసన్నల్లోనే పేపర్ లీకేజీ జరిగిందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అలాగే టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శి అనితా రామంచద్రంలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భానుప్రసాద్, జిల్లా ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ నరేష్, రామాయంపేట నగర కార్యదర్శి ప్రశాంత్, సంయుక్త కార్యదర్శి శివ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జెడి



వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న జేడి నరసింహారావు

**జహీరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కోహీర్ మండలలంతో పాటు జహీరాబాద్ మండలంలో గురువారం అకాలంగా కురిసిన వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను జిల్లా వ్యయసాయ అధికారి జెడి నరసింహారావు ఏడిఏ భిక్షపతితో లిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నరసింహారావు, బిక్షపతిలు మాట్లాడుతూ కోహీర్ మండలంలోని బడంపేట, మనియార్‌పల్లి, వర్నపల్లి, బిలాల్‌పూర్ తదితర గ్రామాల్లో అకాల వర్షానికి మొక్కజొన్న, బొప్పాయి, మామిడి, కూరగాయ పంటలు భారీగా దెబ్బతిన్నాయన్నారు. జహీరాబాద్ మండలంలో 150 ఎకరాల్లో బొప్పాయి, టమాట, మొక్కజొన్న తదితర పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. రైతులు సాగు చేసుకుంటన్న పంటలు వర్షాలకు నష్టపోయిన వివరాలను ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. కార్యక్రమంలో కోహీర్ మండల వ్యవసాయ అధికారి నవీన్‌కుమార్, ఏఈఓ, రైతులు ఉన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్ర్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**సంగారెడ్డి బ్యూరో మార్చి 17,ప్రభాతవార్త:**
ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షకేంద్రాలను జిల్లా ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి శుక్రవారం ఆకస్మీక తనిఖీ చేశారు. సంగారెడ్డిలోని ప్రభుత్వ బాలుర,బాలికల జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి తనిఖీ చేశారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరాతీశారు. పరీక్షల నిర్వాహణ తీరును పరిశీలించారు. తాగునీటి వసతి తదితర సౌకర్యాల గురించి వాకబుచేశారు. ఏలాంటి లోటుపాట్లు లేకుండా పరీక్షల నిర్వాహణ కొనసాగించాలని సూచించారు. పరీక్షలు పూర్తి అయిన తర్వాత అన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తుతో నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని చీఫ్ సూపరింటెండెంట్‌లను ఆదేశించారు.

### ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

శుక్రవారం జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో 95.75శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని డిఐఓ ఒక ప్రకటనలో తెలిపారు. 20152 మంది విద్యార్థులకు గాను 19296 మంది విద్యార్థులు హజరయ్యారని,856 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

## మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట

### ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నాగల్‌గిద్ద, మార్చి 17, ప్రభాతవార్త:** మహిళల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు.నాగల్‌గిద్దలో శుక్రవారం డ్వాక్రా సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలను మండలంలోని 291 సంఘాలకు 59లక్షల 39వేల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులు అందజేశారు. ఎంపిపి అధ్యక్షులు మోతిబాయి రాథోడ్, ఎంపిపి ఉపాధ్యక్షులు పండరి యాదవ్, జడ్పీటిసి సభ్యులు రాజు రాథోడ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మైత్రి పండరి, సర్పంచ్ సంజీవరెడ్డి, ఏపియం అనంతయ్య, సిబ్బంది సాయిలు, తుకారాం, శివనంద స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు లాభదాయకమైన పంట

### లక్ష్యాన్ని చేరుకునేలా అధికారులు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆయిల్ ఫామ్ సాగు అత్యంత లాభదాయకమైన పంట అని ఈ సంవత్సరం లక్ష్యాన్ని చేరుకునేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లాలో అయిల్ ఫామ్ సాగుపై వ్యవసాయ, ఉద్యానవన, అయిల్ ఫెడ్ కార్పోరేషన్ అధికారులు, మండల ఎఓ, ఎడిఓ, ఎఈవోలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో అయిల్ ఫాం సాగులో ఎంతగానో పురోగతి సాధించామని అధికారులను అభినందించారు. ఇదే ఉత్సహంతో ఈ యేడు లక్ష్యాన్ని చేరుకునేలా పని చేయాలన్నారు. రైతులను అయిల్ ఫామ్ పంట సాగు చేసేలా చూడాలన్నారు. ఈనెల చివరిలోపు లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేస్తేనే లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. అయిల్ ఫామ్ డైరీని ప్రతి రైతుకు అందించాలన్నారు. అయిల్ ఫామ్ పంట




సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

సాగులో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన సహించేదిలేదన్నారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, ఉద్యాన వన శాఖ అధికారి రామలక్ష్మి,అయిల్ ఫెడ్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వచ్చిన తర్వాతనే దేవాలయాల అభివృద్ధి

### రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త



శివలింగానికి పూజలు నిర్వహిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్త

**గజ్వేల్, మార్చి 17 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అన్ని పురాతన దేవాలయాలు అభివృద్ధి చెందాయని, పురాతన దేవాలయాల అభివృద్ధి కోసం సిఎం కెసిఆర్ ఎన్నో నిధులు విడుదల వెచ్చించారని రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ చైర్మన్ ఉప్ప ల శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు. శుక్రవారం మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో రావిచెట్టు హనుమాన్ దేవాలయంలో శ్రీ యజుర్వేద స్వాహకార ప్రయుక్త శ్రీశ్రీశ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవతా విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ పాములపర్తి ప్రజలు అందరూ చల్లగా ఉండాలని, సిఎం కెసిఆర్ నాయకత్వంలో దేవాలయాలు కొత్త శోభను సంతరించుకున్నాయని అన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం నెంబర్-1గా ఉందన్నారు. సిఎం కెసిఆర్ నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి ఆలయాల్లో నిత్యం పూజ కోసం దూప దీప నైవేద్యం ఖర్చులు కూడా చెల్లిస్తున్నారని అన్నారు. పూజారులకు నెల నెలా ప్రభుత్వం వేతనాలు అందిస్తుందన్నారు. దేవాలయాల అభివృద్ధికి అత్యధికంగా ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఉప్పల శ్రీనివాస్‌గుప్త రాకతో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి కండువా, శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో హన్మంతరావు, పాములపర్తి ఆలయ కమిటీ సభ్యులు హరిపంతులు, శ్యాంసుందర్‌రావు, అర్థం లక్ష్మణ్, బెల్దె వెంకటేష్, అశోక్, నంగునూరి సత్యనారాయణ, ఉప్పల మెట్టయ్య, తోట బిక్షపతి, సంపత్, శ్రీనివాస్, రమేష్, నాగేందర్, చంద్రశేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**మర్కుక్, మార్చి 17 (ప్రభాతవార్త):** మండలంలోని పాములపర్తిలో వీర హనుమాన్, పలు దేవతామూర్తుల పునః ప్రతిష్ట కార్యక్రమంలో శుక్రవారం రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త పాల్గొని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ భక్త బృందం, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి స్వాగతం తెలిపారు. స్థానిక సర్పంచ్ తిరుమల్‌రెడ్డి, గజ్వేల్ మున్సి పల్ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, నాచారం డైరెక్టర్ సత్యనారాయణ, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అర్థం లక్ష్మణ్, నాయకులు శ్యాంసుందర్, వెంకటేష్, సిద్ధి బిక్షపతి, దొంతుల సత్యనారాయణ, తోట బిక్షపతి, కిరణ్, సంపత్ పాల్గొన్నారు.



ఉప్పల శ్రీనివాస్‌గుప్తను సన్మానించిన ఆలయ భక్త బృందం



మాట్లాడుతున్న నిర్వాసితులు

## అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

**హుస్నాబాద్,మార్చి17,ప్రభాతవార్త**
గౌరవెల్లి ప్రాజెక్టులో సర్వం కోల్పోతున్న తమకు రావాల్సి న పరిహారం ఇవ్వాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమపై ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టించి ఇబ్బ oదులకు గురి చేయ డం సిగ్గుచేటని నిర్వాసితులు మండిపడ్డారు.శుక్రవారం రోజునహుస్నాబాద్ కోర్టులో విచారణకు హాజరయ్యారు.విచారణ అనం తరం వారు మాట్లాడుతూ న్యాయంగా తమకు రావాల్సి న పరిహారం ఇవ్వమని శాంతియుతంగా పోరాటం చేస్తున్న తమపై ప్రభుత్వం అధికారులు అక్రమ కేసులు బనాయించి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సర్వం కోల్పోతున్న తాము స్థానిక ఎమ్మెల్యే కాళ్ల పట్టుకున్నా తమకు న్యాయం జరగలేదన్నారు.ప్రాజెక్టు పనులు అడ్డుకుంటున్నామని అధికార పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని,తాము పనులు అడ్డుకున్నట్టయితే ప్రాజెక్టు పనులు చివరి దిశకు ఎలా వచ్చాయో సమాదానం చెప్పాలన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు రావాల్సి న పూర్తి పరిహారంతో పాటు తమపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి



వడ్డీ మాఫీ చెక్కుల ప్రొసిడింగ్‌లను అందజేస్తున్న ఎంపీపీ

**వెల్దుర్తి, మార్చి17 ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నారని, ప్రభుత్వం అందజేసే వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మాసాయిపేట మండల కేంద్రంలోని మహిళా భవనంలో మహిళా సంఘాలకు వడ్డీ మాఫీ చెక్కుల ప్రొసిడింగ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్వరూప మాట్లాడుతూ మాసాయిపేట మండలంలో 68 మహిళా సంఘాలకు రూ.16,46,116 చెక్కులను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. తహశీల్దార్ మాలతి, సర్పంచి మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, కెనరా బ్యాంక్ మేనేజర్ విఠల్‌రెడ్డి, ఏపీఎం శంకరయ్య, సీసీ రజిత, ఈవోలు సంతోష్, కవిత, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**నిజాంపేట, మార్చి 17, ప్రభాతవార్త ః** నిజాంపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ నుండి గాంధీ విగ్రహం వరకు జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 32 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పున:నిర్మాణ పనులకు మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి శుక్రవారం రోజున శంకుస్థాపన చేశారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన మండలాలు ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పనులు కొనసా గుతున్నాయని అన్నారు. అదేవిధంగా నిజాంపేట మండల కేంద్రంలో సీసీ రోడ్డులతో పాటు అనేక అభివృద్ధి పనులు కేటాయించడం జరిగిందని, త్వరలోనే మండల కేంద్రానికి ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మెదక్ నుండి సిద్దిపేట వరకు 765 డిజి రోడ్డు నిర్మాణ పనులులో బాగంగా మండలం మరింత అభివృద్ధి దిశగా ముందుకి వెళుతుందన్నారు. మండల ఎంపీపీ సిద్దరాములు, గ్రామ సర్పంచ్ అనూష లక్ష్మీనర్సింలు, ఉప సర్పంచ్ బాబు, ఎంపిటీసీ లహరి కిష్టారెడ్డి, సొసైటీ చైర్మెన్లు అందె కొండల్‌రెడ్డి, బాపురెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, యూత్ అద్యక్షుడు రాజు, నాయకులు సత్యనారాయణ, రంజిత్‌గౌడ్, తిరుమలగౌడ్, వెంకటేశం, రాము, వెంకటస్వామిగౌడ్, అబ్దుల్ పాషా, చంద్రయ్య, స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గుడ్డు నిధులు గుటుక్కు..

### - తక్కువ బరువున్న గుడ్లు సరఫరా
### - చూసి చూడనట్లుగా ఐసీడీఎస్ అధికారులు

**నారాయణఖేడ్, మార్చి 17 ప్రభాతవార్త:**పిల్లలకు,గర్భిణీలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు గుడ్ల సరఫరా చేస్తుంది. అధికారులు చూసి చూడనట్లుగా ఉండటంతో గుత్తేదారు తన ఇష్టానుసారంగా గుడ్లు,కొన్ని పెద్దవి,కొన్ని చిన్నవి సరఫరా చేస్తున్నాడు.దీంతో పిల్లలు బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహార ప్రక్రియ అంతంత మాత్రంగానే సరఫరా చేస్తున్నాడు. నారాయణఖేడ్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాలను వెళ్లి చూడగా చిన్న సైజు గుడ్లు దర్శనమిచ్చాయి. జిల్లాలో ఐదు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 1504 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. బాలింతలు, గర్భిణీలు ఐదేళ్ల లోపు చిన్నారులకు గుడ్లు పంపిణీ చేస్తున్నారు.నారాయణఖేడ్ నియోజకవర్గంలో మొత్తం 404 అంగన్‌వాడీ కేంద్రాలు పని చేస్తున్నాయి. అందులో 282 అంగన్‌వాడీ కేంద్రాలు, మిని అంగన్‌వాడీ కేంద్రాలు 122 ఉన్నాయి. ఆరునెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలు సుమరుగా 9737 మంది పిల్లలు, మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల వరకు 7757 పిల్లలు, గర్బవతులు మొత్తం 2147, బాలింతలు 2305 ఉన్నారు. నిబంధనల ప్రకారం నిత్యం సగటున 50 గ్రాముల బరువున్న గుడ్డును గుత్తేదారు సరపరా చేయాలి.కాని ఒక్కో గుడ్డు బరువు 25, 30 గ్రాములు ఉండటం గమనార్హం.ఒక్కో కిస్తీ అంటే (30 గుడ్లు) సుమారుగా కిలోన్నర ఉండాలి కాని కిలో, కిలో పావు ఉన్న పట్టించుకునే వారు లేరు. నారాయణఖేడ్ తాలుకాలో ఆయా మండల కేంద్రాల ఐసీడీఎస్ కేంద్రాలకు సరఫరా చేసే గుత్తుదారుకు ప్రభుత్వం నెల వారీగా ధర చొప్పున ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుంది. అదే తక్కువ పరిమాణమున్నవి బయటి ధర కన్నా రూ.1 తక్కువగా తీసుకోచ్చి అందించడంతో నెలలో లక్షలాది రూపాయలు గుత్తేదారు దండుకుంటున్నారు.అందుకే చిన్న గుడ్డుకు ఒక్కొంటికి రూ.2.50 రూ.3 చొప్పున తీసుకోచ్చి సరఫరా చేస్తున్నట్లు ఇట్లే స్పష్టమవుతోంది. గిట్టుబాటు ఎక్కువగా ఉంటుందనే తీరుతోనే కొందరు సరఫరాదారులు ఈ తరహ ఎత్తుగడకు సిద్దపడుతున్నారు.సుమారుగా ఖేడ్‌తాలు కాలోని ఆయా మండలాల అంగన్‌వాడీ సెంటర్లకు నెలకు సుమారుగా లక్ష యాభై మూడువేల ఆరవై సరఫరా అవుతున్నట్లు సమాచారం. ఖేడ్ పట్టణంతో పాటు మనూరు, నాగల్‌గిద్దా, కంగ్టి, సిర్గాపూర్, కల్హేర్, నిజాంపేట మం డలా కేంద్రాల్లో ప్రభుత్వం ద్వారా సరఫరా చేసే గుడ్లను గుత్తేదారు తన ఇష్టానుసారంగా సరఫరా చేస్తున్నాడు. లాభాపేక్ష కారణంగా తక్కువ బరువున్న గుడ్లను సరఫరా చేసినా పర్యవేక్షించాల్సి న ఆయా మండలాల సూపర్‌వై జర్లు చుట్టుపు చూపుగా వచ్చినట్టుగాన వారం పది రోజుకో మారు ఆయా అంగన్‌వాడీ కేంద్రాలకు దర్శనమి స్తుంటారని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు.

### పక్కా జిల్లాల నుంచి మరి చిన్నివి తెప్పిస్తున్నారు

పొరుగు జిల్లాలోని కొన్ని కోళ్ల ఫారాలు సహా ఇతర రాష్ట్రాల నుంచి ఈ చిన్న గుడ్లను తీసుకోస్తున్నట్లు తెలుస్తోంది.



తక్కువ సైజు గుడ్ల కీస్తీ

కోవిడ్ కారణంగా గుడ్లకు బాగా డిమాండ్ పెరిగింది. సాధా రణంగా ఉండే వాటి కన్నా తక్కువగా ఉండే వీటికి గ్రాము లను బట్టి ధర ఉంటున్నట్లు సమాచా రం. గరిష్టంగా 45 గ్రాముల వరకు బరువు ఉన్న వాటినే ఏరికోరి తెస్తున్నారు. కోళ్ల ఫారాల్లో మొదటి సారి కోడిగుడ్డు పెట్టిన పుడు చిన్న పరిమాణంలోనివి వస్తుంటాయి.దీంతో తక్కువ దరకు కొనుగోలు చేసి జిల్లాలోని ఆయా కేంద్రాలకు సరఫరా సమాచారం. వీటిని ఆయా అంగన్‌వాడీ కేంద్రాలకు చేరవేయడంలోనూ కొందరు వ్యూహత్మకంగా వ్యవహ రిస్తున్నారు. కొన్ని చోట్ల సంబంధిత పర్యవేక్షణ అధికారుల సహకారం ఉందనే ఆరోఫణలున్నాయి. అందుకే ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలకు దర్జాగా చిన్నవే చేరవేస్తున్నారు. కొందరు అంగన్ వాడీ ఉపాధ్యాయులు అధికారులకు ఫిర్యాదు చేస్తున్న పరిస్థితుల్లో మార్పు రావడం లేదు.

### పద్మావతి, జిల్లా సంక్షేమాధికారి:

ఈ విషయమై జిల్లా అధికారి పీడీని వివరణ కొరేందుకు ప్రయత్నించగా ఫోన్ నాట్ కవరేజ్ అని వచ్చింది.



సంబరాలు చేసుకుంటున్న బిజెపి నాయకులు

## బిజెపి ఎమ్మెల్సీ గెలుపు.. నాయకుల సంబరాలు

**పెద్దశంకరంపేట, మార్చి 17 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి గెలుపొందడంతో శుక్రవారం పెద్దశంకరంపేటలో ఆ పార్టీ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు కోణం విఠల్ మాట్లాడుతూ తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ పాలనను కొనసాగిస్తుందన్నారు. రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబాన్ని గద్దెదింపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు మంగలి కృష్ణ, బండల శ్రావణ్, బుగుడాల కృష్ణ, విశ్వనాథం, సాయిలు, సురేష్, విజయ్‌కుమార్, సంగమేశ్వర్, నార్సింగ్ కృష్ణ, దుమ్ము సాయిలు, కుమార్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

**మెదక్‌లో...**



సంబరాలు చేసుకుంటున్న బిజెపి నాయకులు

**మెదక్, మార్చి 17 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్‌జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ, తపస్ అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి గెలుపొందిన సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు టాపాసులు కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా బీజేపీ అభ్యర్థులు గెలవడం ఖాయమని, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్ధన్‌రెడ్డి, సింగాయిపల్లి గోపి, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధు, మల్లేష్గౌడ్, గోవింద్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు బెండె వీణ, మండలాల అధ్యక్షులు నాయిని ప్రసాద్, సంతోష్‌చారి, నల్ల రవిగౌడ్, అంజిగౌడ్, చింతల భూపాల్, కలిపి నాగరాజు, ఆకుల రాము, కరణం గణేష్, బక్కవారి శివ, లోకేష్, రమేష్, సత్యం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**పెద్దశంకరంపేట, మార్చి 17 ప్రభాతవార్త:** అగ్ని ప్రమాదాల నివారణపై శుక్రవారం పెద్దశంకరంపేట అగ్నిమాపక శాఖ అధికారులు డాన్‌బాస్కో పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక యంత్రం సహాయంతో మంటలు ఆరిపే విధానంపై విద్యార్థులకు, సిబ్బందికి వివరించారు. ప్రతి ఒక్కరూ తమ ఆవరణలో అగ్నిమాపక నిరోధక సాధనాన్ని అందుబాటులో ఉంచుకోవాలని ఫైర్‌స్టేషన్ అధికారి శ్రీశైలం సూచించారు. వేసవిలో అగ్ని ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని, వాటిని నివారించడానికి వెంటనే అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది రాజేందర్, గోపాల్, రాజశేఖర్, నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ నివారణ కోసమే కంటి వెలుగు



కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దుర్తి, మార్చి 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మానెపల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, డాక్టర్ శిరీషలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, దగ్గరి చూపు, దూరపు చూపు ఉన్నవారు తప్పకుండా కంటి వెలుగు శిబిరంలో వారి ఆధార్‌కార్డుతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, తద్వారా వారికి కావలసిన కంటి అద్దాలను ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి వెంకటమ్మ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించిన క్వాలిటీ కంట్రోలర్

**కొల్చారం, మార్చి 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగాయిపేటలో నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం క్వాలిటీ కాంట్రోలర్ డాక్టర్ రాజేష్ సందర్శించి పరిశీలించారు. అనంతరం రంగంపేట పీహెచ్‌సీ సీహెచ్‌వో సుదర్శన్‌కు సలహాలు, సూచనలు ఇచ్చారు. శిబిరానికి హాజరయ్యే ప్రజలకు కల్పించిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.



కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోలర్ డాక్టర్ రాజేష్

# వైభవంగా ధనలక్ష్మీ జాతర ఉత్సవాలు

**శివ్వంపేట, మార్చి17 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన శివ్వంపేటలో ధనలక్ష్మీ (లక్ష్మీ అమ్మవారు) దేవాలయంలో రెండు రోజులుగా జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం విధంగానే ఈ సంవత్సరం కూడా లక్ష్మీ అమ్మవారి దేవాలయం ధర్మకర్త ఇసుగారి నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. పెద్దఎత్తున వివిధ గ్రామాల నుండి పుట్టింటికి వచ్చిన ఆడపడుచులతో పాటు స్థానికులు కూడా అమ్మవారికి స్థానికులు ఒడి బియ్యంతో పాటు ఇతర విరాళాలు అందజేసి మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం సాయంత్రం ఒగ్గు కథలు, పోతరాజు విన్యాసాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనేక మంది మహిళలు బోనాలు సమర్పించుకున్నారు. అదేవిధంగా బండ్ల ఊరేగింపు కూడా కన్నుల పండుగలా జరిపారు. వివిధ ప్రాంతాల ప్రజాప్రతినిధులు కూడా హాజరై పూజల్లో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల్లో ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, కేహెచ్ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి కీర్తన హనుమంతరావు, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, సర్పంచి పత్రాల శ్రీనివాస్‌గౌడ్ దంపతులు, మాజీ సర్పంచి పులిమామిడి స్రవంతి నవీన్‌గుప్త దంపతులు,



పూజలు నిర్వహిస్తున్న ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, ప్రజాప్రతినిధులు, నాయకులు

నాయకులు కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, న్యాయవాది శ్రీనివాస్‌గౌడ్, ఇసుగారి శ్రీనివాస్, కొడకంచి రవీందర్‌గౌడ్, వజ్జ రాములు, దంతాన్‌పల్లి సర్పంచి కన్నారం దుర్గేష్, ఇసారపు శ్రీనివాస్‌గౌడ్, కాముని నాగేష్, ఇసుగారి అరుణ్, ఇసుగారి రాము, ఇసుగారి చిన్న మల్లేష్, మీనాజిపేట కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విరాళాలు అందజేసిన దాతలు..

లక్ష్మీదేవి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి దాతలు విరాళాలు ప్రకటించారు. ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ 10 వేల రూపాయలు, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త 21 వేల రూపాయలు, మాజీ సర్పంచి స్రవంతి నవీన్‌గుప్త 15 వేల రూపాయలు, సర్పంచి శ్రీనివాస్‌గౌడ్ 5 వేల రూపాయలు, సుదర్శన్‌గౌడ్ 2 వేల రూపాయలు, త్రినేష్‌గౌడ్ 3 వేల రూపాయల చొప్పున విరాళాలు అందజేశారు.

# సిపిఎం కార్యకర్తలను అడ్డుకున్న పోలీసులు



అవుశాపూర్‌లో ప్రభుత్వ స్థలంలో సీపీఎం కార్యకర్తలు గుడిసెలు వేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకుని డీసీఎం వ్యాన్‌లో పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 17, ప్రభాతవార్త:** మండలంలోని అవుశాపూర్ ప్రభుత్వ భూమిలో ఇళ్ల స్థలాల కొరకు సీపీఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేస్తుండగా కార్యకర్తలను పోలీసులు అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బీదలకు డబుల్‌బెడ్రూం ఇండ్లు ఇస్తామని ఇవ్వకపోవడం, పక్కా ఇండ్ల కొరకు స్థలాలు కేటాయించకపోవడంతో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అవుశాపూర్‌లోని ప్రభుత్వ స్థలం సర్వేనెంబరు 96లో గుడిసెలు వేస్తామని పిలుపునిచ్చింది. ఈ మేరకు సీపీఎం నాయకులు పెద్ద ఎత్తున అవుశాపూర్‌లోని ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి గుడిసెలు వేసేందుకు యత్నించగా ఘట్‌కేసర్ పోలీసులు అడ్డుకుని ఆందోళనకారులను డీసీఎం వ్యాన్ ఎక్కించి ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు చింతల యాదయ్య తదితరులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 8 యేండ్లు అవుతున్నా పేద ప్రజలకు డబుల్ బెడ్రూం ఇండ్లుగాని, పేదలకు ఇండ్ల స్థలాలు గాని ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం పేదల బాధలు పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి గుడిసెలు వేసుకుని జీవనం సాగించేందుకు యత్నించగా పోలీసులను ఉసిగొల్పి సమస్యను అంతం చేయాలని చూస్తుందని అన్నారు. పేద ప్రజలకు ఇళ్లు, ఇంటి స్థలాలు కేటాయించేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సబిత, సునీత, నర్సింహ, రమేశ్, యాదగిరి, వెంకటేశ్, అయిలమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత అవార్డులకు దరఖాస్తులు స్వీకరణ

**మేడ్చల్, మార్చి 17. ప్రభాతవార్త :**

ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత 2023 అవార్డుల కోసం మేడ్చల్ మున్సిపాలిటి పరిధిలో స్వచ్ఛత కార్యక్రమాల అమలుకు, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ చూపిన మహిళల నుంచి ధరఖాస్తులు అహ్వానిస్తున్నామని మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ రాములు ఓ ప్రకటనలో కోరాడు. వ్యక్తిగత స్వయం సహాయక, చిన్న తరహా సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ, సెప్టిక్ ట్యాంక్‌ల శుభ్రత, వ్యర్థాల శుద్ధికరణ, చెత్త సేకరణ, చెత్తతో కళాకృతు ల తయారి, తడి చెత్త వినియోగం తదితర విభాగాల్లో కృషి చేస్తున్న మహిళ లు ఈ అవార్డు ఎంపిక కోసం అర్హులని తెలిపాడు. ఈ నెల 22 వ తేదీ లోపు మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన వారికి జూన్ 5న నిర్వహించే ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో అవార్డులు అందజేస్తామని పేర్కొన్నాడు.

### తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు

**బొంరాస్‌పేట్, మార్చి 17, ప్రభాతవార్త :**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఏవీఎన్ రెడ్డి గెలుపొందిన సందర్భంగా బొంరాస్‌పేట్ మండల విద్యావనరుల కేంద్రం అవరణలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయసంఘం మండల అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాపిరెడ్డి, రవీందర్‌గౌడ్ పాల్గొని ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసనమండలి అభ్యర్థి ఎవీఎన్ రెడ్డి అఖండ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా ఉత్సవాలను నిర్వహించడం జరిగిందన్నారు. తమ సంఘం తపస్‌పై నమ్మకం ఉంచి మీ అమూల్యమైన మొదటి, రెండవ ప్రాధాన్యత ఓటు వేసి ఎవీఎన్ రెడ్డిని గెలిపించిన ఉపాధ్యాయ లోకానికి సదా రుణపడి ఉంటామని అయన అన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై పోరాడే వ్యక్తిగా మంచి మార్పుకి శ్రీకారం చుట్టిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అనిత ఘాకూర్, గౌరవ అధ్యక్షులు శ్రీప్రియ, ఉపాధ్యాక్షులు వెంకటేషం, కోశాధికారి సేవ్యానాయక్, గోపాల్, శంకరప్ప, శశివర్ణ , ఈశ్వర య్య, లక్ష్మికాంత్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సహకారంతో సిసి రోడ్డు నిర్మాణం

**కొడంగల్, మార్చి 17ప్రభాతవార్త**

ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహకారంతో కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు బాలాజీనగర్ ప్రాంతంలో నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయని మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే వ్యక్తిగత సహకులు శ్రీనివాస్‌తో కలిసి బాలాజీనగర్ ప్రాంతంలో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గతంలో కొడంగల్ పట్టణంలోని శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆలయ పరిధిలో ఉన్న సీసీ రోడ్లు ఏడాది వరకు పూర్తి చేయిస్తానని కాలనీవాసులు, భక్తులకు అప్పట్లో హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే ఆదేశాలతో బ్రహ్మోత్సవాలకు ఎలాంటి ఈలంకం లేకుండా సీసీ రోడ్డు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కాగా సీసీ రోడ్డు పనులు కొనసాగుతుండడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గెలుపుతో నాయకుల సంబురాలు

**కుల్కచర్ల మార్చి17 ప్రభాతవార్త :** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ నియోజకవర్గంలో బిజెపి బలపరిచిన ఎవిఎన్ రెడ్డి ఘనవిజయం సాధించడం సంతోషకరమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లద్‌రావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలో మండల పార్టి అధ్యక్షుడు గాదె మహిపాల్ ముదిరాజ్ జిల్లా ప్రదాన కార్యదర్శి ఘనపురం వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సంబరాలు చేసుకుని ప్రజలకు స్వీట్లు పంచిపెట్లారు. .ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లద్‌రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిశ్శబ్ద నిర్ణయం తెలిపారని కల్వకుంట్ల ఫ్యామిలీకి కాలం దగ్గర పడిందని అన్నారు. ఉపాధ్యాయులను, ప్రజలను వేదిస్తున్నకేసీఆర్ ప్రభుత్వానికి ఈ పలితం చెంపపెట్టు లాంటిదని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అఖండ విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ జానకిరామ్, బిజెవైఎం జిల్లా ప్రదాన కార్యదర్శి శ్రీకాంత్‌రావు, సీనియర్ నాయకులు వీరారెడ్డి, వార్వాల అంజిలయ్య, చంద్రలింగం, భీమయ్య, యువమోర్చా మండల అధ్యక్షుడు గడుసు మహిపాల్, ఒబిసి మోర్చా మండల అధ్యక్షుడు గుడల వెంకటేష్, సుంకరి వినోద్, హనుమంతు, వార్డు సబ్యులు కాటన్‌పల్లి మహిపాల్, పంతుల శివ, సుంకు మల్లేశం, బాల్‌రాజ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### ఉపసర్పంచ్ వార్డుసభ్యుల ఫిర్యాదుపై విచారణ చేపట్టిన డిపిఓ

**బొంరాస్‌పేట్, మార్చి 17, ప్రభాతవార్త :**

దుద్యాల్ గ్రామపంచాయతీలో ఎలాంటి పనులు చేపట్టకుండానే గ్రామపంచాయతీ నిధులను దుర్వినియోగం చేశారని గ్రామసర్పంచ్ మహ్మద్ ఖాజాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ నెల 6వ తేదినజిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఉపసర్పంచ్, వార్డుసభ్యులు ఇచ్చిన ఫిర్యాదుపై శుక్రవారం నాడు డిపిఓ తరుణ్‌కుమార్ విచారణ చేపట్టారు. ఫిర్యదుపై స్పందించిన జిల్లా కలెక్టర్ విచార ణకు ఆదేశించడం జరిగిందని, గ్రాపంచాయతీ రికార్డులను స్వాదిన పరుచు కున్నారు. వారం రోజులలో నిధుల దుర్వినియోగంపై పూర్తి నివేదికను కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు అయన తెలిపారు. గ్రామంలో నిర్వహించి ప్రతి పనికి కూడా రికార్డులు ఉన్నాయని, తనపై ఉపసర్పంచ్, వార్డుసభ్యులు చేసిన ఆరోపణలు అవస్తవం అని దుద్యాల్ గ్రామసర్పంచ్ మహ్మద్ ఖాజా తెలిపారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి జైపాల్ పాల్గొన్నారు.

### ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా దీక్ష ప్రారంభం

**కొందుర్గు, మార్చి 17, (ప్రభాతవార్త) :**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చేసిన పేపర్ లీకేజీపై సీబిఐ చేత విచారణ జరిపించాలని 30 లక్షల మంది నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హైదరాబాద్‌లో చేపట్టిన ఆమరణ నిరహార దీక్షకు మద్దతుగా కొందుర్గులో శుక్రవారం ఆ పార్టీ నాయకులు అమరణ నిరహార దీక్ష చేపట్టారు. మండలంలోని నిరుద్యోగ యువకులందరూ తమ దీక్షకు మద్దతు ఇవ్వాలని అ పార్టీ షాద్‌నగర్ అసెంబ్లీ ఇంఛార్జీ తాడేపల్లి రాములు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పస్పుల ప్రశాంత్, తోండపల్లి దర్శన్, గోర్లకాడి శ్రీను, దుర్గని శ్రీనివాస్, ఉదయ్‌కృష్ణ, నర్సింలు, పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయం

**తాండూరు టౌన్ మార్చి17, ప్రభాతవార్త :**

వచ్చేఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తాండూరు ఇంచార్జీ రమేష్ మహారాజ్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు, ఏఐసిసి మెంబర్ టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షు తాండూరు ఇంచార్జీ రమేష్ మహారాజ్ కార్యకర్తల సమక్షంలో హాత్ సే హాత్ జోడోయాత్రను తాండూరు టౌన్‌లోని మర్రి చెట్టు కూడలి ప్రధాన మార్కెట్ గాంధీ చౌక్ లక్ష్మీ సూపర్ మార్కెట్ గంజ్ ప్రాంతాలలో కొనసాగిస్తూ ..ప్రజలతో మమేకమై చేయిచేయి కలుపుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కాంగ్రెస్ వాదాన్ని వినిపిస్తూ యాత్రను సాగిస్తున్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలనలో ఏ ఒక్కరికి ఇల్లు రాలేదని ,కరెంట్ బిల్లులు మోత మోదుతుందని సిలిండర్ ధర ఆకాశానంటిందని, నిత్యవసర సరుకులు అందడం లేదని, పంటకు గిట్టుబాటు ధర రాలేదని ప్రజలు తమ గోడును రమేష్ మహారాజ్‌తో వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన రమేష్ మహారాజ్ మాట్లాడుతూ.....పేద ప్రజలకు న్యాయం జరగాలంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రావాలని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని అప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, ఉత్తమ్ చంద్, జనార్ధన్ రెడ్డి, నర్సింలు, నర్సి రెడ్డి, తాండూరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అలీమ్ ,కావలి సంతోష్ కుమార్, నాగేష్ మల్లికార్జున్ బసవరాజ్ ,సర్ధార్ ఖాన్, రాము నాయక్, మెకానిక్ రాజు, మాజీ కౌన్సిలర్ రవి, బతుల భీమ్ శంకర్, బతుల వెంకటేష్ తాండూరు టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ హాబీబ్ లాలా, తాండూరు టౌన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాము, తాండూరు టౌన్ మైనా ర్టీ ప్రెసిడెంట్ ఖాజా రియాజుద్దీన్, కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి పార్టీ ముఖ్య నేతలు, తదితరులు పాల్గొన్నారు.



సంబరాలు చేసుకుంటున్న బిజెపి నాయకులు

## కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం

**-మున్సిపల్ పరిధిలో 164 కుక్కల పట్టివేత**

**-63 కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్**

**-చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్**

**కీసర, మార్చి 17, ప్రభాతవార్త :**

దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని వివిద కాలనీలలో తిరుగుతున్న కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం వివిద కాలనీలలో కుక్కలను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ వివిద కాలనీలలో వీధి కుక్కలు ఎక్కువగా ఉండి చిన్న పిల్లలను, పెద్దలను కరిచి ఇబ్బందులకు గురి చేస్తుండటం ద్వారా జంతు జనన నియంత్రణ మరి యు వీధి కుక్కల కొరకు యాంటీ రాబిస్ టీకాలు ఇచ్చే బ్లూ క్రాస్ సంస్థ తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ యాంటీరాబిస్ మాత్రమే కుక్కలు శాస్త్రీయంగా సమర్ధవంతంగా రాబిస్ వ్యాధిని నివారించగలదన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ జరిగిన కుక్కలు, కుక్కల సంఖ్య తగ్గిస్తాయని దీని వలన కుక్క కాట్లు తగ్గుతాయన్నారు. మున్సిపల్ మొత్తంగా 164 కుక్కలను పట్టడం జరిగిందని, 63 కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించి రాబిస్ టీకాలు ఇప్పించి వదలడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరి ఇన్స్పెక్టర్ ప్రభు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు సహకార సంఘంలో సర్వసభ్య సమావేశం

**కోట్‌పల్లి, మార్చి 17 ప్రభాతవార్త :**

బంట్వారం మండల కేంద్రంలో శనివారం నాడు ఉదయం 11, గంటలకు సహకార సంఘం సొసైటి అధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల సహకార సంఘం చైర్మన్ రాంచెంద్రరెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి సొసైటి డైరెక్టర్‌లు, బ్యాంకు సిబ్బంది, మెంబర్లు సకాలంలో హజరు కావలని వారు పేర్కోన్నారు.

### కౌన్సిలర్ల నుంచి పన్ను వసూలు చేపడుతున్నాం

**గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ రాములు**

**మేడ్చల్, మార్చి 17. ప్రభాతవార్త :**

కౌన్సిలర్లను సైతం వదలకుండా ఆస్తి పన్నులను అందరి వద్ద వసూళు చేపడుతున్నామని గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ రాములు కోరాడు. మున్సిపాలిటిలోని వార్డుల వారిగ పన్నుల వసూళ్లు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటిలోని ఆస్తి పన్నుల వసూళ్లను ఈ ఆర్థిక సంవత్సరం లోపు వందశాతం వసూళు చేపట్టేందు కు తీవ్ర ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. బకాయిలు ఉన్న వారికి నోటీసులు అందజేసి పన్నులు వసూలు చేస్తున్నామన్నారు. కౌన్సిలర్ల వద్దకు వెళ్లి బకాయిలను వసూళు చేపట్టామని తెలిపారు. బకాయిదారు లు వెంటనే పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరాడు. కార్యక్రమంలో మున్సిపల్ బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

### 'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

**మేడ్చల్, మార్చి 17. ప్రభాతవార్త :**

కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ లావణ్య హన్మంత్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని గిర్మాపూర్‌లో శుక్రవారం కౌన్సిలర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంద్రియాలలో ప్రధానమైన కంటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని, కంటి సమస్యలు ఉన్న వారు వెంటనే పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కంటివెలుగు కార్యక్రమంలో చేపడుతున్న పరీక్షలను ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు హత్మం త్‌రెడ్డి, మహిళా సంఘం గ్రామ కో ఆర్డీనేటర్లు సంతోషి, కంటి వైద్యులు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు అండ సిఎం రిలీఫ్ ఫండ్

**మేడ్చల్, మార్చి 17. ప్రభాతవార్త :**

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అండగా నిలుస్తున్నదని గుండ్లపోచంపల్లి మున్సిపల్ 7వ వార్డు కౌన్సిలర్ రాజకుమారి సుధాకర్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని బాసురాగడి గ్రామానికి చెందిన నవీన్ ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రి పాలై అధిక ఖర్చులు అయిన అతను సీఎం రిలీఫ్ ఫండ్ పథకాలనికి ధరఖాస్తు చేసుకున్నాడు. దీంతో అతనికి మంజూరైన రూ 27,500ల చెక్కును శుక్రవారం కౌన్సిలర్ అతనికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలోని పేదలకు రాష్ట్ర ప్రభు త్వం అందిస్తున్న పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి అధిక ఖర్చులు భరించలేని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆదుకుంటున్నదని అన్నారు.

### గాలిగూడ గ్రామాన్ని సందర్శించిన అధికారులు

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 17,(ప్రభాతవార్త):**

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గాలిగూడ గ్రామాన్ని శుక్రవారం మండల అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి పారిశుద్య పనుల వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు గ్రామం లో తడి పొడి చెత్త సేకరించాలని ఎంపిడిఓ మహేష్‌బాబు అన్నారు. గ్రామం లో ఎప్పటికప్పుడు పారిశుద్య పనులు చేపట్టాలని ఆయన పెర్కోన్నారు. అలాగె గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, నర్సరీ, క్రీడా ప్రాంగణాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ ప్రవల్లిక, టెక్నికల్ అసిస్టెంట్లు లక్ష్మారెడ్డి, దేవోజి, సర్పంచ్ పాలమురు యాదయ్య, పంచాయితీ కార్యదర్శు లు కృష్ణయ్య, మల్లెష్, గ్రామస్తులు తిరుమలేష్, సంజయ్య, బాల్‌రాజు తదిత రులు పాల్గొన్నారు.

### కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

**అక్కన్నపేట, మార్చి 17, ప్రభాతవార్త :** కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అక్కన్నపేట మండలం చాపగానితండాలో జరిగింది. ఎస్ఐ తాండ్ర వివేక్ కథనం ప్రకారం చాపగానితండాకు చెందిన గుగులోతు రాజునాయక్(30)కు నాలుగేళ్ల క్రితం చెరువుముందుతండాకు చెందిన బానోతు రాజేశ్వరి(లావణ్య)తో వివాహం జరగింది. కొద్ది రోజులుగా భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతుండడంతో భార్య 10 రోజుల క్రితం విడాకుల నోటీసు పంపించింది. నోటీసు చూసిన రాజునాయక్ భార్యను ఒప్పించి తీసుకొద్దామని వారి ఇంటికి వెళ్లగా మామ అత్త, బావమరిదులు తిట్టి కొట్టడంతో మనస్థాపానికిగురై ఆత్మహత్య చేసుకున్నాడని రాజు తల్లి గుగులోతు కనకవ్వ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

**మెదక్ అర్బన్, మార్చి17 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మెదక్ పట్టణంలో వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం అయ్యగారి ప్రభాకర్ (48) 13వ తేదీన కాలకృత్యాల కోసం ఇంటి నుంచి బయటకు వచ్చి ప్రమాదవశాత్తు మల్లెం చెరువులో పడి మృతి చెందాడు. మృతుని భార్య యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### పిడుగుపడి పడి గేదె మృతి

**కోహేడ, మార్చి 17, ప్రభాతవార్త :** మండలపరిధిలోని కూరెల్ల గ్రామంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి పిడుగు పడడంతో అదే గ్రామానికి చెందిన రైతు జాగిరి శ్రీనివాస్‌కు చెందిన పాడి గేదె మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సదరు రైతు శుక్రవారం తెల్లవారుజామున వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి చూడగా రోజు పాలిచ్చే గేదె విగతజీవిగా పడి ఉండడంతో కన్నీరుమున్నీరు అయ్యారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ గాజుల రమేష్ బాధితున్ని పరామర్శించారు. ప్రభుత్వ పరంగా బాధిత రైతుకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మార్గం తిరుపతి, చిట్యాల శంకరయ్య, కొండేటి నగేష్, పొన్నాల రవీందర్, కొనవేని రవి, చింతల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



పిడుగు పాటుకు పాడి గేదె మృతి



కంటి వెలుగును ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనితభూంరెడ్డి, చిత్రంలో కౌన్సిలర్ యాదమ్మ తదితరులు

## కంటివెలుగు శిబిరం ప్రారంభం

**దుబ్బాక, మార్చి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి కంటి చూపును అందించాలని లక్ష్యంతో సీఎం కేసీఆర్ రెండో విడత కంటి వెలుగును ప్రవేశ పెట్టడం జరిగిందని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, కౌన్సిలర్ బట్టు యాదమ్మఎల్లంయాదవ్ అన్నారు. శుక్రవారం దుబ్బాక పట్టణంలోని 12వ వార్డులో వారు మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, తిమ్మాపుర్ వైద్యాధికారి డాక్టర్ భార్గవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బత్తుల స్వామి, దుబ్బాక బాలకిషన్‌గౌడ్, ఆస స్వామి, మార్కెట్ కమిటి వైస్‌చైర్మన్ చెక్కపల్లి పద్మయ్య, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పల్లె వంశీకృష్ణగౌడ్, బండి రాజు, పల్లె రామస్వామిగౌడ్, రాజిరెడ్డి, మల్లగౌడ్, చంద్రయ్య, అంగన్ వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## దేవతల దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

### టిఎస్ఐఎండిసి చైర్మన్ శ్రీనివాస్



దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎర్రోళ్ల శ్రీనివాస్

**కొండపాక, మార్చి 17, ప్రభాతవార్త:** దేవతల దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని టిఎస్ ఎంఐడిసి చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని లకుడారంలో శుక్రవారం రెండవ రోజు పరమేశ్వర నందీశ్వర శ్రీసంతాన నాగేంద్రస్వామి సమేత విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో దేవతల అశీర్వాదంతో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకుపోతుందన్నారు. సీఎం కేసీఆర్ హయంలో పాత దేవాలయాల పునరుద్దరణ, కొత్త దేవాలయాల నిర్మాణం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్, మార్కుక్ మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెండ మధు, కర్ణాకర్‌రెడ్డి, యెల్లు శ్రీనివాస్, మేర్గుజో కర్ణాకర్, కాన్గుల చంద్రం, కాన్గుల కర్ణాకర్, కంకనాల మల్లేశం, లంబ మైసయ్య, ఈగ స్వామి, రమేష్, బచ్చలి రవి, దేవి నర్సింలు, కొట తిరుపతి, గట్టు చంద్రం, కొడిత్యాల సంతోష్, కంకనాల నర్సింలు, బాలక్రిష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ



లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**గజ్వేల్, మార్చి 17 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామి కళ్యాణ మహోత్సవంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆయన వెంట శ్రీగిరిపల్లి సర్పంచ్ చంద్రమోహన్‌రెడ్డి, డాక్టర్ శంతన్‌రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ ప్రవీణ్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లిలో చేనేత విగ్రహాన్ని ఆవిష్కరించిన వంటేరు



చేనేత విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, మార్చి 17 (ప్రభాతవార్త):** గతంలో ఏ ప్రభుత్వాలు చేనేత కార్మికుల కోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టలేదని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆర్అండ్ఆర్ కాలనీ ఎర్రవల్లి గ్రామంలో చేనేతవిగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ చేనేత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, అవసరాలకు చేనేత చేయూత పథకం గుండె ధైర్యాన్ని ఇస్తున్నాయన్నారు. చేనేతకార్మికులకు ప్రభుత్వం పెన్షన్ అందిస్తుందన్నారు. రైతుబీమా తరహాలో చేనేత కార్మికులకు బీమా తీసుకోవడంతో చేనేత కార్మికుల్లో మనోధైర్యం కలిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకారం బాలమణి రాములు, గజ్వేల్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు నవాజ్‌మీరా, పద్మశాలి సంఘం నాయకులు నాగేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిబిపై జైలులో ఖైదీలకు అవగాహన సదస్సు

**సిద్దిపేట రూరల్, మార్చి 17, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ అధికారి అదేశాల మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని జైలులో ఖైదీలకు క్షయ(టిబి) వ్యాధిపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సదస్సులో టిబి వ్యాధి లక్షణాలు, చికిత్స విధానాలను వివరించారు. టిబి వ్యాధి వస్తే పూర్తి చికిత్స ఉచితంగా అందించడంతోపాటు నెలకు రూ. 5 వందల చొప్పున అరు నెలలు ఖాతాలో ప్రభుత్వం వేస్తుందన్నారు. ఖైదీలు టిబి వ్యాధి లక్షణాలు ఉంటే వెంటనే తెమడా పరీక్షలు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా జైలు సూపరింటెండెంట్ వికాస్, టిబి సూపర్‌వైజర్ ఎల్.రాజు, టిబి హెచ్ఐవి సరిత తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతితో పాటు బాధ్యతలు పెరుగుతాయి

### అడిషనల్ డిసిపి అడ్మిన్ మహేందర్

**సిద్దిపేట రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** సిద్దిపేట ఏసీపీ ఆఫీస్‌లో విధులు నిర్వహిస్తున్న(1990 బ్యాచ్ కానిస్టేబుల్) హెడ్ కానిస్టేబుల్ శంకర్‌రావు ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా శుక్రవారం అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్‌ను సీపీకార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పదోన్నతి పొందిన శంకర్‌రావును డీసీపీ అడ్మిన్ మహేందర్ అభినందించి మాట్లాడారు. పదోన్నతితోపాటు బాధ్యతలు పెరుగుతాయ న్నారు. ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి పోలీసుశాఖకు మంచి పేరు తేవాలన్నారు.



ఏఎస్ఐగా పదోన్నతి పొందిన శంకర్‌రావును అభినందిస్తున్న డీసీపీ అడ్మిన్ మహేందర్

# ప్రభుత్వ భూమి కబ్జా... పట్టించుకోని అధికారులు

- బిఆర్ఎస్ నాయకులు అండతోనే రియల్టర్ కబ్జా
- బదిలీపై వెళ్లిన రెవెన్యూ సిబ్బంది జిమ్మిక్
- రూ.45 లక్షలు ఖర్చుచేసి, కోట్ల భూమిని కాజేసిన రియల్టర్
- కోర్టును ఆశ్రయిస్తాం.. ప్రభుత్వ భూమిపై పోరాడతాం
- -బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఖాజీపేట రాజేందర్ ఆరోపణ



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**కౌడిపల్లి, మార్చి 17, ప్రభాతవార్త:** 15రోజులుగా ఓ బడారియల్టర్ బిఆర్ఎస్ నాయకుల అండదండలతో కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిని కబ్జాచేసి చదును చేస్తుంటే, నిత్యం జాతీయ రహదారి గుండా జిల్లా ఉన్నతాధికారులు చూస్తూ వెళుతున్నాతప్ప పట్టించుకోవడంలేదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఖాజీపేట రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడూతూ పక్షం రోజులుగా బిజేపి శ్రేణులు పోరాటం చేస్తున్నా జిల్లా యంత్రాంగంలో చలనం రాకపోవడం బాధాకరమ న్నారు. 765డి జాతీయ రహదారికి ఆనుకునివున్న సర్వేనెం. 245లో లావణి భూమి విస్తీర్ణం దాదాపు 436.14 ఎకరాలు ఉండగా, 245/1లో ప్రభుత్వ భూమి 334.16 ఎకరాలు ఉండగా, అందులో 290.15 ఎకరాలు గిరిజనుల పోడు భూమిగా గుర్తించిగా, 53.1 ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించగా, 245/2 నుండి 245/18 వరకు 91 ఎకరాల భూమి పట్టాగా ఉన్నట్లు రెవెన్యూ అధికా రులు వివరణ ఇచ్చినప్పటికి మొత్తం విస్తీర్ణంలో దాదాపు 10.38 ఎకరాల భూమి ఏమైనట్లు అని తహసీల్దార్ కార్యాలయంలో అధికారులను అడిగితే పొంతలేని సమాధానంతోపాటు, ధరణిలో పొందు పర్చిన విధంగా ఇవ్వడం జరిగిందని, అన్యాయం జరిగినట్లు గుర్తిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించండి అని ప్రస్తుత తహసీల్దార్ తెలిపినట్లు ఆయన వివరించారు. గతంలో ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్లిన రెవెన్యూ సిబ్బంది చేతి వాటంతో ధరణిలో తప్పుడు రికార్డులు పొందుపర్చినందున సర్వే నం. 245లో ప్రభుత్వ భూమిని పట్టాభూమిగా మార్చి ఉండవచ్చని అనుమానం కలుగుతుందని ఆయన తెలిపారు. రియల్టర్ పట్టా భూమిని కొనుగోలు చేసుంటే గిరిజనతండాలకు, తునికి గ్రామానికి రూ. 45 లక్షలు ఎందుకు ఇచ్చారో అర్థం కావటం లేదని ఆయన పేర్కొన్నారు. ఆ భూమిపై ప్రభుత్వ సర్వేయర్ చేత సర్వేచేయించి ఇచ్చిన లేఅవుట్‌లో క్లియర్‌గా 245 సర్వే నంబర్‌లో 7.18 ఎకరాల భూమి ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై సమగ్ర సమాచారం కోసం ఈ నెల 2వ తేదీన ఆర్‌టిఐ ప్రకారం సమాచారంకై ధరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఎట్టిపరిస్థితులో రియల్టర్ చేతులో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని విడిపించుకోవడానికి కోర్టును ఆశ్రయించి తీరుతామని ఆయన హెచ్చరించారు. కార్య క్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రాఖేష్, ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి ఆశోక్, సతీస్, రమేష్, వెంకటేశ్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్, మండల కార్యదర్శులు కుమార్, లక్ష్మణ్, సురేష్, వెంకటేశ్, బూత్ అధ్యక్షులు రాజు, నాయకులు



వడ్డేపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## కంటివెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జడ్‌పిటిసి

**రాయపోల్, మార్చి 17 ప్రభాతవార్త :** ప్రజలు కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి అన్నారు. రాయపోల్ మండలం వడ్డేపల్లిలో సర్పంచ్ బచ్చు చంద్రశేఖర్‌తో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ, కంటివెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మునయ్య, ఏఎంసీ డైరెక్టర్ లింగం, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## కంటివెలుగును ప్రజలు ఉపయోగించుకోవాలి : సర్పంచ్



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ భూపాల్‌రెడ్డి

**ములుగు, మార్చి 17 (ప్రభాతవార్త):** కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అలీనగర్ సర్పంచ్ భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర బిఆర్ఎస్ యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్‌తో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటిసమస్యలు ఉన్నవారు కంటివెలుగు పథకాన్ని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశాలకు గడువు పొడిగింపు

**హుస్నాబాద్ రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** సాంఘీక సంక్షేమ బిసి సాధారణ గురుకుల విద్యా సంస్థలలో 5వ తరగతి ప్రవేశాలకు ధరఖాస్తుల స్వీకరణ గడువు మార్చి 20వ తేదీవరకు పొడిగించినట్లు పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ చూసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 23న ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఆడపడుచు వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేత

**జగదేవ్‌పూర్, మార్చి 17 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తీగుల్ నర్సాపూర్ గ్రామానికి చెందిన వడ్ల లావణ్య, లక్ష్మయ్యల కూతురు కల్పన వివాహం శుక్రవారం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో జరుగుతుండగా సర్పంచ్ గర్నెపల్లి రజిత రమేష్ సొంత ఖర్చులతో పుస్తెలు, మెట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఏ ఆడపడుచు వివాహం జరిగినా తమవంతు సహాయంగా పుస్తెలు, మెట్టెలను అందజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బోయిని కృష్ణ, నర్సింహ్మాచారి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం

### -ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**మర్కుక్, మార్చి 17 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేద ప్రజలకు వరంలాంటిదని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన చిన్నబోయిన ప్రభాకర్ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో మంజూరైన రూ.60వేల చెక్కును శుక్రవారం ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డిలతో కలిసి ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబ సభ్యులు సిఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల కోసమే ఈ పథకాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## పేద వధువుకు పుస్తెలు, మెట్టెలు అందజేత

**రామాయంపేట, మార్చి 17, ప్రభాతవార్త :** రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామానికి చెందిన పేద వధువు వివాహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సౌజన్యంతో పుస్తెలు, మెట్టెలు అందజేసినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు బిల్ల శ్యామ్‌రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన చాకలి చిన్నలింగం కుమార్తె వివాహానికి పుస్తెలుమెట్టెలు అందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు సురేందర్, లక్ష్మణ్ నాయక్, సుధాకర్‌రెడ్డి, రాజు, కుమార్, ప్రభు, దుర్గయ్య, యాదగిరి, భూమయ్య, విజయ్, రాములునాయక్, ప్రవీణ్, దాసు, రమేస్, సంతు, సత్యనారాయణ, పాప్లనాయక్, బాబు, పుల్సింగ్ నాయక్, కాముని శంకర్ పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణ పనుల్లో లోపించిన నాణ్యత ప్రమాణాలు

### బిజెపి పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్

**రామాయంపేట, మార్చి 17, ప్రభాతవార్త :** పట్టణంలో సిద్దిపేట రోడ్డులో చేపడుతున్న రోడ్డువెడల్పు పనులలో భాగంగా నిర్మిస్తున్న సైడ్ డ్రెయిన్ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించడంలేదని పట్టణ బిజెపి అధ్యక్షుడు శంకర్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని వివేకానంద సర్కిల్ నుండి సీతయ్యగుడి వరకు నిర్మిస్తున్న పనులలో ఎక్కడా స్టీలు, ఇసుక కనిపించడం లేదన్నారు. అభివృద్ధి కార్యక్రమాల పేరిట జరుగుతున్న ఏ ఒక్క నిర్మాణాలలోనూ నాణ్యత పాటించడం లేదన్నారు. నాణ్యత లోపించడం వల్ల నిర్మించినవాటిని భవిష్యత్ తరాలవారికి, అవసరాలకు వాటిని అందివ్వలేమన్నారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కాంట్రాక్టర్‌లతో కుమ్మక్కయి ప్రభుత్వ నిర్మాణ పనులలో ఈ విధంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఊర్లలో నిర్మించే చిన్నపాటి మురికికాలువల నుండి కాళేశ్వరం ప్రాజెక్టు వరకు ఇలాగే వ్యవహరిస్తుందన్నారు. ఇప్పుడు నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణం పరిధి పూర్తిగా వ్యాపారాలకు అనుకూలంగా ఉండే ఏరియా అని, ఇక్కడ పెద్ద వాహనాలు డ్రైనేజీ పై ఆపడం వల్ల అది తొందరగా పాడయ్యే అవకాశం ఉంటుందని వ్యాపారస్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని భారతీయ జనతా పార్టీ పక్షాన కోరుతున్నామని ఆయన తెలిపారు.



రూ.2 లక్షల బీమా చెక్కు అందజేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎఫ్‌డిసి చైర్మన్

**మర్కుక్, మార్చి 17 (ప్రభాతవార్త):** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ఎఫ్‌డిసిచైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కర్కపట్ల గ్రామానికి చెందిన గాజు రాములు గతకొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందాడు. మృతుడు గాజు రాములుకు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉన్నందున ప్రమాద బీమా రూ.2 లక్షల చెక్కును మృతుడి భార్య సుజాతకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రంలతో కలిసి ప్రతాప్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని కొనియాడారు. కెసిఆర్ ప్రభుత్వం హయాంలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలతో పాటు ప్రమాదవశాత్తు మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలకు కూడా ప్రమాద బీమా రూ.2 లక్షలు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, స్థానిక సర్పంచ్ నర్సింలు, ఉపసర్పంచ్, నాయకులు మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ అందరూ నేర్చుకోవాలి



సిపిఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు సాయిసిందూ, అనిల్

**చిన్నశంకరంపేట, మార్చి 17, ప్రభాతవార్త:** సిపిఆర్ ఎలా చేయాలో అందరూ నేర్చుకోవాలని, అత్యవసర సమయాలలో విలువైన ప్రాణాలను కాపాడవచ్చని మండల వైద్యాధికారి సాయిసింధూ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐకేపి భవనంలో చేగుంట మండల వైద్యాధికారి అనిల్‌తో కలిసి సిపిఆర్ గురించి అవగాహన కల్పించారు. సిపిఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని వారు తెలిపారు. ఆశా కార్యకర్తలకు సిపిఆర్ చేయడం ద్వారా ఆగిపోయిన గుండె ఎలా కొట్టుకుంటుంది వారికి అవగాహన కల్పించారు.

## బాల్య వివాహాలు చేయడం నేరం



బాల్యవివాహాల గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, మార్చి 17, ప్రభాతవార్త:** బాల్య వివాహలు చేయడం చట్టరీత్యా నేరమని హెచ్‌టీయూ(హ్యూమన్ ట్రాఫికింగ్ ఎస్ఐ) మల్లయ్య తెలిపారు. శుక్రవారం చిన్నశంకరంపేటలో షీటీంసభ్యులతో కలిసి ఆశా వర్కర్లకు, వైద్య సిబ్బందికి వారు అవగాహన కల్పించారు. బాల్య వివాహలను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రత ఒక్కరిదని చెప్పారు. బాలికలకు కనీస వయసు వచ్చేవరకు వివాహం చేయకూడదని తెలిపారు. బాల్య వివాహలను అడ్డుకోవడంలో అంగన్‌వాడీలది, ఆశాలది కీలక పాత్ర అని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు సాయిసిందూ, అనిల్ తదితరులు ఉన్నారు.

## పుస్తెలు, మెట్టల వితరణ

**చిన్నశంకరంపేట, మార్చి 17, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం సూరారం గ్రామానికి చెందిన చాకలి శేఖర్, నర్సమ్మ దంపతుల కూతురు మమత వివాహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షులు రమణ సహకారంతో కాంగ్రెస్ నాయకులు పుస్తెలు, మెట్టెలను అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోండ్ల రామస్వామి, వెంకటేశం, శేఖర్, బాబు తదితరులు ఉన్నారు.

**మైనంపల్లి ట్రస్టు ద్వారా...**

చందాపూర్ గ్రామంలో మైనంపల్లి రోహిత్ ట్రస్టుద్వారా పుస్తెలు, మెట్టలను అందించారు. కార్యక్రమంలో పట్టణ సర్పంచి రాజిరెడ్డి, నాయకులు కోడూరి రమేష్ గౌడ్, బాలేరు, లక్ష్మణ్‌గౌడ్, సత్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కొల్చారం మండలంలో ఆరు కుటుంబాల ఆడపడుచుల వివాహాలకు...**

**కొల్చారం, మార్చి17 ప్రభాతవార్త:** మండలంలో ఆరు కుటుంబాల ఆడపడుచుల వివాహాలకు బీజేపీ నాయకులు రామిరెడ్డి రఘువీరారెడ్డి పుస్తెలు, మెట్టెలు అందజేశారు. శుక్రవారం అప్పాజిపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల లక్ష్మీ, రాములు దంపతుల కుమార్తె శిల్ప వివాహానికి, వరిగుంతం గ్రామానికి చెందిన వీరన్నగారి భారతమ్మ, కృష్ణ దంపతుల కుమార్తె వివాహానికి, కిష్టాపూర్ గ్రామానికి చెందిన అక్కెం వినోద, రాజయ్య దంపతుల కుమార్తె రూప వివాహానికి, పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన అయ్యారి శోభ, ఆదివయ్య దంపతుల కుమార్తె సంధ్య వివాహానికి, కోనాపూర్ గ్రామానికి చెందిన మల్లయ్య, కిష్టయ్య దంపతుల కుమార్తె నవనీ వివాహానికి, కిష్టాపూర్ గ్రామానికి చెందిన తోష శోభ, భూమయ్య దంపతుల కుమార్తె వెంకటలక్ష్మీ వివాహానికి రామిరెడ్డి రఘువీరారెడ్డి పుస్తెలు, మెట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబీకులకు పరామర్శ

**సిద్దిపేట రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** పట్టణ మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు భారత్‌నగర్‌లో వృద్ధురాలు మల్లవ్వ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ బాధిత కుటుంబీకులను పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో పబ్బోజి దయాకర్, మహిళా విభాగం అధ్యక్షురాలు మంతూరి సత్తమ్మ, పద్మ, భాగ్య పాల్గొన్నారు.



నియామకం ప త్రాన్ని అందిస్తున్న డాక్టర్ సూర్యచ ంద్ర వర్మ

## కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేద్దాం

### డిసిసి ఒబిసి సెల్ చైర్మన్ సూర్యవర్మ

**సిద్దిపేట రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరిస్తూ పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని డీసీసీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్ర వర్మ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులుగా మిద్దె ప్రసాద్ గౌడ్‌ను నియమిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలో డీసీసీ ఓబీసీ సెల్ అధ్యక్షులు సూర్యచంద్రవర్మ నియామకం పత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ కాపాడుకుంటామన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చితీరుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జంగోని శ్రీనివాస్‌గౌడ్, సామల సంతోష్, గరిపల్లి వెంకన్న, బంక చిరంజీవి యాదవ్, మున్నా, సత్తన్న, కుమార్, అర్షద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగడికిష్టాపూర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

**మర్కుక్, మార్చి 17 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులే ఉపాధ్యాయులై స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. డీఈఓగా దినేష్, ఎంఈఓగా అఖిల్, హెచ్ఎంగా మైత్రి, ఉపాధ్యాయులుగా వెన్నెల, సంధ్య, కార్తిక్, హరిప్రసాద్, భరత్‌లు వ్యవహరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు ఓంకార్ రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారని తెలిపారు. ఇందులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, హారిక, చిన్నికృష్ణ, నవీన, సరిత, హాసీనా, మౌనిక, కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం : కౌన్సిలర్ వరలక్ష్మి

**గజ్వేల్, మార్చి 17 (ప్రభాతవార్త):** సిఎంఆర్ఎఫ్ పేదలకు వరమని 3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మికనకయ్య పేర్కొన్నారు. శుక్రవారం ప్రజ్ఞాపూర్‌లోని 3వ వార్డుకు చెందిన కోడిమల్ల నర్సింలుకు సిఎం సహాయనిధి ద్వారా వచ్చిన రూ.32వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేశారన్నారు. సిఎం సహాయనిధి ఎంతో మంది పేదలకు ఆపదలో అండగా నిలిచిందని, పేదలు కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన తర్వాత వారికి ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ నుండి ఆర్థికంగా ఆదుకుంటుందన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కదుల్ల ఎల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : సిఐ

**సిద్దిపేట రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** వాహనాదారులు ట్రాఫిక్ నింధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ రామకృష్ణ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని ఎన్సాన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోడ్డునియమాలు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు, సలహాలు పాటిస్తూ సేఫ్టీగా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. మోటార్‌సైకిల్ వాహనదారులు హెల్మెట్, డ్రైవర్లు సీట్ బెల్టు ధరించాలన్నారు. మద్యం తాగి సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం నేరమన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించనివారికి జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ రావు, అధ్యాపకులు, ఎస్ఐ గోపాల్‌రెడ్డి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**కొల్చారం, మార్చి17 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిందని బీఆర్ఎస్ నాయకులు, యూత్ ఐకాన్ రవితేజారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పైతర గ్రామానికి చెందిన బాసారం పోచమ్మకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.28 వేల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కును పైతర గ్రామంలో అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, యూత్ ఐకాన్ రవితేజారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని, ఆపదలో ఆపన్న హస్తంలాఆదుకుంటుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అనారోగ్యంతో బాధ పడుతున్న కుటుంబాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎంతో మంది పేదలు లబ్ధి పొందుతున్నారని, మెరుగైన వైద్య సేవలు పొందుతున్నారు. ప్రజల క్షేమమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేద ప్రజలకు భరోసా ఇస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. పేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలు అండగా ఉంటుందన్నారు. చెక్కు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి మురళీ గౌడ్, ఎంపీటీసీ ఎల్లయ్య, వార్డు సభ్యులు షాదుల్లా, విద్యా కమిటీ చైర్మన్ నర్సింలు, బీఆర్ఎస్ నాయకులు ప్రణీత్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.


**PUBLICATION OF NOTICE IN PETITION UNDER THE GUARDIAN AND WARDS ACT IN THE COURT OF THE HON'BLE XI ADDL. CHIEF JUDGE CITY CIVIL COURTS, AT HYDERABAD. GWOP NO. 9 OF 2023**

Between:
Varala Prashanth Kumar ...Petitioner
AND
All Concerned ...Respondents

WHEREAS the Petitioner Varala Prashanth Kumar, S/o. Late V. Padmarao, 18-7-466/2/A/8, Ambika Nagar, Uppuguda, Hyderabad-500053, guardian of Kasala Sai Kiran, only son of Late Kasala Sudarshan and Late Manju Kasala, aged 16 years, Minor, R/o. 18-7-466/2/A/8, Ambika Nagar, Uppuguda, Hyderabad-500053 has filed the above petition for appointment of the legal guardian for the following properties of the deceased parents of the minor child for protection and welfare of the minor child.

1. LIC Policy Nos: 649332706 and 649332707 of branch Mehdipatnam, Gudimalkapur Road, Hyderabad, in the name of the father of the minor totaling to Rs.4,89,000
2. Balance Amount of Rs.51,629.84 as on 2-7-2022 in the Savings Bank Account bearing No.103410011087069 of the father of the Minor in the Union Bank of India, JNTU Branch, JNTU Campus, Kukatpally, Hyderabad-500 085
3. Balance Amount of Rs.32,969.30 as on 2-7-2022 in the Savings Bank Account bearing No.103410100115691 of the mother of the Minor namely Manju Kasala in the Union Bank of India, JNTU Branch, JNTU Campus, Kukatpally, Hyderabad-500 085
4. Fixed Deposit Amount of Rs. Rs.3,81,380/- with accrued interest as on 25-03-2023 in the name of the father of the Minor with Customer ID No. 02842520 in Andhra Bank Now Union Bank of India, JNTU Branch, JNTU Campus, Kukatpally, Hyderabad-500 085 Hyderabad-500 085
5. Fixed Deposit Amount of 1,06,660 under pledge with the bank and net amount claim will be rupees 40,114/- in the name of the mother of the Minor namely Manju Kasala with Customer ID No. 43001139 in Andhra Bank Now Union Bank of India, JNTU Branch, JNTU Campus, Kukatpally, Hyderabad-500 085
6. Pensioner benefits and family pension in respect of the father of the Minor from the JNTUHCEH, Kukatpally, Hyderabad
7. Fixed Deposit Amount of Rs.67505/- with accrued interest as on 29-09-2022 in the name of the father of the Minor with Customer ID No. 02842520 in Andhra Bank Now Union Bank of India, JNTU Branch, JNTU Campus, Kukatpally, Hyderabad-500 085
8. All that the Piece and Parcel of Open Plot bearing No. 18, admeasuring 248 Sq. Yds. or 208 Sq. Meters in Sy. No. 297/uu2, situated at Muthangi Village, MPP Patancheru, ZPP Medak at Sangareddy, under the Jurisdiction of District Registrar Medak at Sangareddy, and bounded by North: Park, South: Plot No.17, East: Plot No.19 and West:30' Wide Road.
9. Fixed Deposit Amount of Rs. Rs.63,711/- with accrued interest as on 25-03-2023 in the name of the mother of the Minor namely Manju Kasala with Customer ID No. 43001139 in Andhra Bank Now Union Bank of India, JNTU Branch, JNTU Campus, Kukatpally,

This notice is hereby issued to the respondents regarding the institution of this petition. If any person has any objection to the grant of permission to the petitioner for appointment as the legal guardian of the said minor child, then he/she should appear in the court on **28-03-2023 at 10.30 a.m** either in person or through an authorised agent or lawyer for filing objections failing which the petition shall be decided in accordance with law. Given as per the orders of the Hon'ble Court **23rd February, 2023**

**M.V. PAVAN KUMAR, M.SEKHER**
Advocates
Plot No.42NP, H.No.25-42, Road No.5, SSR Nagar Colony, Almasguda, Hyderabad-112



దళిత బంధులో వాహనాన్ని అందిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధుల దృశ్యం

## దళిత బంధు లబ్దిదారులకు వాహనాలు అందజేత

**కంది, మార్చి 17, ప్రభాతవార్త:** మండలంలోని ఉత్తర్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు లబ్దిదారులకు దళిత బంధు పథకంలో వాహనాలను అందచేశారు. గ్రామానికి చెందిన మామిడి బుచ్చయ్యకు 5లక్షల 40వేల రూపాయలతో కూడిన మారుతి సుజికీ వాహనం, అదే గ్రామానికి చెందిన ఏ గోపాల్‌కు 2లక్షల 39వేల రూపాయల విలువ గల ఆటో బజాజ్ వాహనాలను కందిలోని మండల రెవిన్యూ కార్యాలయ ఆవరణలో అందచేశారు. తహసీల్దారన విజయ లక్ష్మి రాథోడ్, ఎంపిపి సూపరిండెంట్ వేణు గోపాల్, ఎంపిపి సరళ, ఉత్తర్‌పల్లి సర్పంచ్ టి బాలయ్య, కో-ఆప్షన్ సభ్యులు ఖరీం ఖాన్, ఎంపి టిసి సభ్యులు నందు కిశోర్, లక్ష్మన్ గౌడ్, విజయ్ పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సహాయం అందజేత

**కంగ్టి, మార్చి 17, ప్రభాతవార్త:** పేదల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అందరికి అండగా ఉంటానని సర్పంచ్ సురేఖ రాథోడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వాచ్ తండాలో జామీబాయి, శివాజీ వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి తన వంతుగా 5వేల రూపాలయను విరాళంగా అందించారు. నాయకులు మహిపతి నాయక్, రామారావు, శ్రీనివాస్‌రెఉడ్డి, వెంకట్, లక్ష్మణ్, అంబర్‌సింగ్, తండా వాసులు పాల్గొన్నారు.

## మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



మహిళలకు చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**కంగ్టి, మార్చి 17, ప్రభాతవార్త:** మహిళల సాధికారతే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తోందని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కంగ్టిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 553 డ్వాక్రా గ్రూపు సంఘాలకు 1 కోటి 1 లక్ష, 94వేల రూపాయల చెక్కును అందచేశారరు. ఎంపిపి అధ్యక్షులు సంగీత వెంకట్‌రెడ్డి, జడ్పీపిసి సభ్యులు కోట లలిత ఆంజనేయులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు డ్వాక్రా గ్రూపు అధికారులు, ఐకెపి ఎపిఎం ధన్‌రాజ్, సీసీలు రాజు పాటిల్, జగదీశ్వర్, రాధిక, సతీష్, కల్లప్ప, వీరాచారి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**-మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి**

**జహీరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 7వ తారీఖు నుంచి 30వ తేదీ వరకు కేంద్ర పట్టణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ భారత దేశ వ్యాప్తంగా స్వచ్ఛోత్సవ 2023 క్యాంపెన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జహీరాబాద్ మున్సిపల్ కమీషనర్ జి మల్లారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా వీన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత అవార్డ్ 23లో సత్కరించేందుకు సిద్దంగా ఉన్నట్లు పేర్కొన్నారు. పారిశుద్యం, ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ చాటిన మహిళలకు సత్కరించేందుకు అర్హులైన మహిళలు (ఎంటర్ ప్రెన్యుర్స్ వ్యక్తిగతం, స్వంయ సహాయక సంఘాలు, చిన్న తరహా మహిళ ఎంటర్ ప్రైజెస్, స్టార్టప్స్, ఎన్ జీఓస్) ఈ నెల 21వ తారీఖు లోగా ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. కార్యాలయానికి అందిన ధరఖాస్తుల నుంచి 5 మంది ఉత్తమ ధరఖాస్తులను ఏప్రిల్ 25వ తేదీలోపు రాష్ట్రానికి అందచేస్తామన్నారు. ఏప్రిల్ 25 నుంచి 29వ తేదీలోపు ర్యాష్ట వ్యాప్తంగా 5 ఉత్తమ ధరఖాస్తులను ఎంపిక చేసి ఒక ధరఖాస్తును సెంట్రల్‌కు పంపుతారన్నారు. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగర, రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులతో సత్కరించడం జరుగుతుందన్నారు. ఈ నెల 29న వార్డుల వారిగా స్వచ్ఛత యాత్ర ర్యాలీఉ నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మమిళ లు, స్వయం సహాయక సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. పూర్తి వివరాల కు 9849905919, 9000013806లను సంప్రదించాలని కమీషనర్ మల్లారెడ్డి పేర్కొన్నారు.

## పన్యాలను సందర్శించిన టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్ విద్యార్థులు



పన్యాల గ్రామాన్ని సందర్శించిన విద్యార్థులు

**హత్నూర మార్చి 17,ప్రభాతవార్త:** పన్యాల గ్రామాన్ని శుక్రవారం టాటా ఇన్‌స్టూట్ ఆఫ్ సోషల్ సైన్స్‌కు చెందిన విధ్యార్థులు సందర్శిం చారు. గ్రామంలోని రైతులతో కలిసి గ్రామంలో వేస్తున్న పంటల వివరాలను, సాగుతీరును ఆడిగి తెలుసుకున్నారు. పంటసాగులో ఎదుర్కొంటున్న సమస్యల గురించి వాకబు చేశారు. పంట విక్రయాల గురించి తెలుసుకోవడంతో పాటు ఇతర సాగువివరాలను ఆడిగి తెలసుకున్నారు. గ్రామంలో జరుగుతున్న వ్యవసాగసాగు, రైతులకు ప్రభుత్వం నుండి అందుతున్న సౌకర్యాలు, సేవల గురించి స్థానిక సర్పంచ్ శ్వేతబుచ్చిరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బుచ్చిరెడ్డి, ఎఇఓ స్రవంతిలు విధ్యార్థుల బృందానికి వివరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రవీందర్‌రెడ్డి

**కౌడిపల్లి, మార్చి 17, ప్రభాతవార్త:**

కౌడిపల్లి మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల సినియర్ నాయకులు గౌండ్ల కిషన్ గౌడు కుమార్తె వివాహం శుక్రవారం నాడు మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ఓ ప్రయివేట్ పంక్షన్ హాల్‌లో జరుగుతుండగా టిపిసిసి డెలిగేట్ సోమన్న గారి రవిందర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోరి శ్రీనివాస్ రావు, పార్టీ నాయకులు బెంది రమేష్ గౌడు, కిషన్ గౌడు, గోల్ల కిష్టయ్య, రాములు, కొండాపురం రమేష్, పరం లాల్ పర్వతాలు, అష్రఫ్, పెంట్యా, కృష్ణ, కొమురయ్య, వినోద్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, గణేష్, రవి, బోస్లె ఏల్లం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

### హెచ్‌అండ్ఎం సరికొత్త స్ప్రింగ్ కలెక్షన్స్

ఫ్యాషన్‌రంగంలో తనదైన ముద్రవేసుకున్న హెచ్‌అండ్ఎం. ఈ బ్రాండ్ దుస్తులు యువతకు బాగా నచ్చుతాయి. ఎప్పటికప్పుడు యువత అభిరుచికి తగ్గట్లుగా స్ప్రింగ్ సీజన్‌కు సంబంధించి సరికొత్తసేకరణను సిద్ధం చేసింది. ఇస్లా హెన్నెస్ యొక్క మిథికల్ ద్వీపం నుంచి ప్రేరణ పొందిన ఈ సరికొత్త సేకరణ వినియోగదారులకు ప్రయోగాలు చేసేందుకు అవకాశాన్నిస్తుంది. వివిధ రకాల క్రాఫ్టెడ్ సాఫ్ట్‌టోన్‌లు, బోల్డ్ ఆకారాలు స్పర్శ ఆకృతిలో సరికొత్త వెరైటీలను అందిస్తుంది.



ఉర్సేహి షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## గంగా జమునతెహజీబ్ సంస్కృతికి ప్రతీక తెలంగాణ

**-పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**రామచంద్రాపురం, మార్చి 17, ప్రభాతవార్త:** ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి సిఎం చంద్రశేఖర్‌రావు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని, గంగా జమున తెహజీబ్ సంస్కృతికి ప్రతీకగా తెలంగణ నిలిచేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రికి భారతీ నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో హజ్రత్ సైలాని బాబా ఉర్సే ఋ షరీప్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యేను ఉత్సవ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్సవాల్లో యువకులు ఏర్పాటు చేసిన పంక ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో నూతన మసీదులు, ఈద్గాలు, అశిర్ఖానాల నిర్మాణాలకు తన వంతు సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. నిరుపేద ముస్లింల ఆర్థిక ఆభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, నగేష్ యాదవ్, పరమేష్ యాదవ్, పృథ్విరాజ్, సీఐ సంజయ్‌కుమార్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా వేణుగోపాల స్వామి విగ్రహ ప్రతిష్టాపన

**-ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, మార్చి17 ప్రభాతవార్త:**

పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ వేణు గోపాల స్వామి దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యేం గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, గ్రామ ప్రజాప్ర తినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందించామని తెలిపారు. ఆలయానికి సంబంధించి ఎకరా భూమిలో గ్రామ ప్రజల సమక్షంలో త్వరలోనే ఫంక్షన్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు. వేణుగోపాల స్వామి కరుణా కటాక్షాలతో గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, గూడెం మధుసూదన్‌రెడ్డి, నగేష్, ఎంపీటీసీ మంజుల శ్రీశైలం, మాధవి నరేందర్‌రెడ్డి, ఉప సర్పంచి వష్టువర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లన్న జాతరలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు




నందికందిలో మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**సదాశివపేట, మార్చి 17, ప్రభాతవార్త:** మండలంలోని నంది కంది గ్రామంలో కొనసాగుతున్న మల్లన్న జాతర ఉత్సవాల్లో శుక్రవారం సంగారెడ్డి శాసన సభ్యులు తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి) పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జాతర ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే జగ్గారెడ్డిని జాతర నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాంరెడ్డి, సదాశివపేట మండల టీజేఆర్ యువసేన అధ్యక్షులు చింటూ గౌడ్, కంది మండల యూత్ కాంగ్రెస్ చిన్న సాయి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట పట్టణంలో సదాశివపేట మాజీ మున్సిపల్ చైర్మన్ కొత్తగొల్ల అనురాధా కృష్ణ సోదరులు కొత్తగొల్ల చంద్రశేఖర్, సత్తయ్య యాదవ్‌లు కొత్తగా నిర్మించుకున్న ఇంట్లో శుక్రవారం గృహ ప్రవేశం చేశారు. కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి హాజరై నూతన గృహ ప్రవేశం చేసి బాధ్యులను అభినందిం చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు, గడిల రామిరెడ్డి, పడాల ఆంజనేయులు, దిడిగి నాగేశ్, చిరు, కృష్ణ తదితరులు ఉన్నారు.

## మల్లన్న స్వామికి చింత సాయినాథ్ పూజలు

మండలంలోని కంది గ్రామంలో మల్లన్న జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. స్వామి వారి కళ్యాణోత్సవాలకు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ తనయులు చింత సాయినాథ్ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించేలా ఆశీర్వదించాలని భగవంతుడిని వేడుకున్నట్లు చింత సాయినాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చింత సాయినాథ్‌ను గ్రామ సర్పంచ్ కుందన రాజు, ఎంపిటిసి సభ్యులు సునీత సుధాకర్‌లు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదవుల ఆంజనేయులు, బబ్బిలామా, రేజింతల్, ముబారక్‌పూర్ గ్రామాల సర్పంచ్‌లు నల్లుల కుమార్, రమేష్, దశరథ్, ఆలయ కమిటి సభ్యులు సంగన్న, శ్రీనివాస్, నారాయణ, పాపయ్య, రాములు, నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, వరకల రాజు, రాము, ఏసోబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మల్లన్న జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్



విలేకరులతో మాట్లాడుతున్న మైనంపల్లి రోహిత్ తదితరులు

## తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలను ఆదుకుంటాం

**మౌళిక వసతులు కల్పించి ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దుతాం**

**బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మైనంపల్లి రోహిత్**

**నర్సాపూర్, మార్చి 17, ప్రభాతవార్త:** మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వార తల్లి దండ్రులు లేని ఆనాథ పిల్లలను ఆదుకుంటామని అదేవిదంగా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించి వాటిని ఆదర్శ పాఠశాలలు గా తీర్చిదిద్దుతామని బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మైనంపల్లి రోహిత్ అన్నారు. శక్రవారం నర్సాపూర్ పట్టణానికి వచ్చిన సందర్బంగా మైనంపల్లి రోహిత్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సామాజిక సేవచేయడం కోసం మెదక్ నియోజకవర్గంలోని ప్రతి మండలానికి కోటి 25 లక్షల చొప్పున మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వార సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి మండలంలో ఒక ప్రభత్వ పాఠశాలను దత్తత తీసుకొని విధ్యార్థులకు మౌళిక వసతులు కల్పించి ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. తల్లి దండ్రులు కోల్పోయి అనాథలుగా మిగిలిన నిరుపేద అనాథ పిల్లలు 17 సంవత్సరాల లోపు వయస్సున్న పిలల్లకు వారిపేరున 25 వేల చోప్పున వారి బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. తన తండ్రి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు అడుగు జాడల్లో నడుస్తు ప్రజలకు అందుబాటులో ఉండి నిరుపేదలకు కావాల్సి సహాయాన్ని అందించడానికి ముందుంటానని తెలిపారు. నిరుపేదల బిడ్డల పెళ్ళిళ్ళ కు కూడ పుస్తెమట్టెలు అందించడం జరుగుతుందని తెలిపారు. కాగా గతంలో మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వార ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేశామని అదేవిదంగా ప్రసుత్తం కూడ అటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మైనంపల్లి రోహిత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎసన ముస్లీం మైనార్టీ మండల అధ్యక్షులు మహ్మద్ అబుబాయ్, మాజీ సర్పంచ్ శ్రీరామాగౌడ్, ఉప సర్పంచ్ దుర్గాగౌడ్, దండె అశోక్, ఎడ్ల అశోక్, శ్రీనివాస్‌గౌడ్, మహ్మద్ బాబాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ మనుమయ సంఘం పట్టణ కమిటీ కార్యవర్గం ఏర్పాటు



కమిటీ కార్యవర్గం ఎన్నికలో పాల్గొన్న విశ్వకర్మ మనుమయ సంఘం నాయకులు

**నర్సాపూర్, మార్చి 17, ప్రభాతవార్త:**

నర్సాపూర్ పట్టణంలో శుక్రవారం విశ్వకర్మ మను మయ సంఘం నర్సాపూర్ పట్టణ నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విశ్వకర్మ మను మయ సంఘం నర్సాపూర్ పట్టణ నూతన కమిటీ అధ్యక్షులుగా వడ్ల నరెందర్‌చారి, ఉపాధ్యక్షులుగా వడ్ల దయానంద్‌చారి, ప్రధాన కార్యదర్శిగా కాళీదాస్‌చారి, సహాయ కార్యదర్శిగా ప్రవీణ్‌చారి, కోశాధికారిగా ఆంజనేయులుచారి, ప్రచార కార్యదర్శిగా దశరథ చారి, ముఖ్య సలహాదారుడుగా నరెందర్‌చారి (మెకానిక్) లను విశ్వకర్మ మను మయ సంఘం సభ్యులచే ఈ నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈకార్యక్రమంలోవిశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మరి కృపాచారి, పట్టణ మాజీ అధ్యక్షులు సదానంద్‌చారి, నాయకులు శ్రీరాములుచారి, లింగంచారి, నాగరాజ్‌చారి, సతీష్‌చారి, గోవింద్‌చారి, అంజయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

## రెండు తలల పాములు అమ్ముతున్న గ్యాంగ్ అరెస్టు

**-ఆయా రాష్ట్రాలలో పాములను పట్టుకొస్తున్న నిందితులు**

**-తొమ్మిది మంది అరెస్టు.. పరారీలో ముగ్గురు**



పోలీసుల అదుపులో రెండు తలల పాములను విక్రయిస్తున్న వ్యక్తులు

**రామచంద్రాపురం, మార్చి 17, ప్రభాతవార్త:** రెండు, మూడు తలల గల పాములను పట్టుకువచ్చి ప్రజలకు అధిక ధరలకు అమ్ముకుంటున్న గ్యాంగ్‌ను రామచంద్రాపురం పోలీసులు వల పన్ని పట్టుకున్నారు. రామచంద్రాపురం పోలీసు ఠాణాలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మియాపూర్ ఏసిపి నర్సింహారవు రామచంద్రాపురం సిఐ సంజయ్ కుమార్, ఎస్ఐ శశిదర్‌రెడ్డిలతో కలిసి వివరాలు వెల్లడించారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలోని అడవుల నుంచి రెండు, మూడు తలలు గల (మూతులు) పాములను పట్టుకుని వచ్చి రామచంద్రాపుం లోని కాలనీలో ఉంటూ స్థానిక ప్రజలకు మాయమాటలు చెబుతూ అందిన ధరలకు అమ్ముకుంటున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం పోలీసు సిబ్బందితో కలిసి దాడి చేయగా 9 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు, మరో ముగ్గురు పరారయినట్లు పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డికి చెందిన చిన్నోళ్ల మాణిక్‌రెడ్డి, చిత్తూర్ జిల్లాకు చెందిన కె చంద్రశేఖర్, యుగందర్, గోపాల్, ప్రసాద్, తమిళనాడుకు చెందిన వి భాస్కర్, టి నవీన్, కర్ణాటకకు చెందిన యండి భాషా, రమేష్, రాఘవేందర్, అంబర్ విజయ్, షేఖ్ సికిందర్‌లు పాములు అమ్ముకుంటుండగా అదుపులోకి తీసుకునే యత్నం చేయగా ముగ్గురు నిందితులు పరారయినట్లు, మిగతా 9 మందిని అదుపులోకి తీసుకుని రెండు పాములను, 1 లక్ష 90వేల రూపాయలను, రెండు కార్లను, 10 మొబైల్ ఫోన్లను, ఒక తూకమ మిషన్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసిపి వివరించారు.



రెండు తలల పామును పరిశీలిస్తున్న ఏసిపి నర్సింహారావు



రాంతీర్థ్ పాఠశాలలో స్వయం పరిపాలన జరుపుకుంటున్న విద్యార్థుల దృశ్యం

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**కంగ్టి, మార్చి 17, ప్రభాతవార్త:** మండలంలోని రాంతీర్థ్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. చిన్నారి విద్యార్థులు చూడ చక్కని దుస్తువులు ధరించి పాఠశాలకు చేరుకోవడంతో పాఠశాలలో పండగ వాతావరణం కానవచ్చింది. తమ తోటి విద్యార్థులకు పాఠాలు భోదించి క్రమ శిక్షణపై తరగులు తీసుకోవడం హైలెట్‌గా నిలిచింది. ప్రధానోపాధ్యాయులుగా నర్సింహా, ఎంఈఓగా నర్సింలు, డిఈఓగా అనిత, కలెక్టర్‌గా సంగీత, ఉపాధ్యాయులుగా విద్యార్థులు బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్షులు సంగ్‌శెట్టి, కిపాయత్ అలీ, విఠల్‌రెడ్డి, సిఆర్‌పి రాజు, గ్రామ సర్పంచ్ శరణప్ప, ఎస్ఎంసి చైర్మన్ నర్సప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్, ఉపాధ్యాయులు విద్యాసాగర్, అనిత, పండరి, కార్తీక్, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో వ్యాపార కేంద్రం ప్రారంభం

**సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 17,ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో నూతనంగా ఏర్పాటు చేసిన అర్బన్ ఫ్యాషన్ మెన్స్ వేర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మెదక్ ఉమ్మడి జిల్లా డిసిసిబి ఉపాధ్యాక్షులు పట్నం మాణిఖ్యం ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో యజమాని వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



గిరిజన విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందచేస్తున్న దృశ్యం

**జహీరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ గృహంలోని 50మంది విద్యార్థులకు శుక్రవారం పరీక్ష ప్యాడ్లు పంపిణి చేశారు. అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఫౌండర్ చైర్మన్ రాందాసనఅగర్వాల్ పుట్టిన రోజును పురస్కరిం చుకుని రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా పిలుపు మేరకు ఇంటర్నేషన్ వైశ్య ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నామరవికిరణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పండ్లు, బిస్కెట్లు అందచేశారు. పట్టణ న్యాయవాది అనుష గుప్త, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నాయకులు గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆలయాల నిర్మాణానికి ఎమ్మెల్యే కృషి ప్రశంసనీయం

**-మాజీ ఎంపిపి చిలుముల పద్మనర్సింహ్మారెడ్డి**



నూతనంగా నిర్మించే శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయానికి శంఖుస్థాపన చేసి భూమి పూజచేస్తున్న మాజీ ఎంపిపి చిలుము పద్మ నరిసింహ్మారెడ్డి

**కౌడిపల్లి, మార్చి 17, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కౌడిపల్లి ఎమ్మెల్యే తన స్వగ్రామంలో శిథిలావస్థకు గురైన గ్రామదేవతాలయాలకు నూతన ఆలయ నిర్మాణంతో పున:విగ్రహాలను ప్రతిష్టించడంతో పాటు ముదిరాజ్ సంఘంకు వారి ఆరాధదైవమైన శ్రీ పెద్దమ్మ తల్లి నూతన ఆలయా నిర్మాణంకు కృషి చేయడం ప్రశంసనీయమని మాజీ ఎంపిపి చిలుముల పద్మ నర్సింహ్మారెడ్డి పేర్కోన్నారు. శుక్రవారం నాడు గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన ఆలయ నిర్మాణంకు గ్రామ పురోహితులు కోలచల రాజేశ్వర శర్మ వేద మంత్రల నడుమ నిర్వహించిన శంఖుస్థాపన, భూమి పూజ కార్యక్రమాన్నికి ఆమె ముఖ్య అతిథిగా హాజరైనారు. ముందుగా ఆమె భూమి పూజలో పాల్గోన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక విలేకర్లతో ఆమె మాట్లాడుతు ఎన్నో యేడ్ల ముదిరాజ్ సంఘ సభ్యుల కల నేడు ఎమ్మెల్యే ద్వారా సకారాం చేసుకోవడం శుభపరిణామమని ఆమె అన్నారు. ముదిరాజ్‌ల ఆరాధ్య, కుల దైవమైన శ్రీపెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణంకు కంకణబదులుగా ఎమ్మెల్యే పని చేస్తాడని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈమె తోపాటు కోల్చారం జేడ్పిటీసి మేఘమాల సంతోష్ కుమార్, టిడిపి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రమణ రావు, మాజీ వైస్ ఎంపిపి సున్నం సతీష్ ,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు భుజిరంపేట మల్లేశం, ప్రధాన కార్యదర్శి పాండు, నాయకులు దుర్గారెడ్డి, కాలేరు శివాంజనేయులు, డాక్టర్ పురుషోత్తం, మటూరి శాకయ్య, బాల్ లింగం, గౌడిచర్ల వెంకటేశ్, గ్రామ కారోబార్ యేల్లం, ముదిరాజ్ సంఘం సభ్యులు, ఆయా గ్రామాల నుంచి వచ్చిన ముదిరాజ్ సంఘం నాయకులు, ప్రజా ప్రతినిథులు తదితరలు పాల్గోన్నారు.

### అపోహాలు తొలగించడమే లక్ష్యం

భారతదేశంలో ప్రతి సంవత్సరం ప్రతి ఐదుగురు బాలికలలో ఒక బాలిక ఋతుక్రమ విద్యాలేకపోవడం చేత పాఠశాల విద్యాకు దూరమవుతు న్నారు. కొన్ని అధ్యయనాలు వెల్లడించే దాని ప్రకారం ప్రతి 10 మంది తల్లుల్లో ఏడుగురికి ఈ ఋతుక్రమ పట్ల అవగాహన లేదు మరియు దానిని వారు అశుద్ధం లేక మురికి అని బావిస్తున్నారు. తల్లులే తమ పిల్లలకు తొలి ఉపాధ్యాయులురాలు కాబట్టి వారు తమ పిల్లలకు సరైన విద్యనందిచగలరు. ఈ సంవత్సరం మేము తల్లులకు అవగాహన కల్పించడం లక్ష్యంగా చేసుకున్నాము. విష ్పర్ అల్ట్రశానిటరీ న్యాప్కిన్ల ప్రతి ప్యాక్ కొనుగోలుపై ఋతుక్రమ విద్య నందించడం తోపాటుగా ఉచిత ప్యాడ్లను సైతం బాలికలకు అందించడం ద్వారా ఆమెను పాఠశాలలో ఉంచడంలో సహాయం చేస్తున్నాము అని కేర్ గిరీష్ కళ్యాణ రామన్ అన్నారు.